**విలేఖరులు కావలెను**

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

నిరంతర వార్తా ప్రవాహం

# జనసముద్రం న్యూస్

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి:04 | సంచిక:106 | బుధవారం నవంబర్ 12 2025 | ఎడిటర్: వేణు గోపాల్ రెడ్డి | పేజీలు:08 | వెల.రూ. 2.00


## బాంబు దాడి నిందితులను వదలబోం

### భూటాన్ పర్యటనలో ప్రధాని మోడీ హెచ్చరిక



**బాధాతప్త హృదయంతో ఇక్కడికి వచ్చానని వెల్లడి**

దిల్లీలోని ఎర్రకోట వద్ద బాంబు దాడికి పాల్పడిన నిందితులను ఎట్టిపరిస్థితుల్లోనూ వదిలిపెట్టబోమని ప్రధాని నరేంద్ర మోదీ హెచ్చరించారు. దేశంలోని పలు దర్యాప్తు సంస్థలు ఈ ఘటనపై దర్యాప్తును ముమ్మరం చేశాయని.. దాడికి గల కారణాలను దర్యాప్తు సంస్థల అధికారులు త్వరలో వెల్లడించనున్నారని తెలిపారు. పేజి 2లో ▶

## ఢిల్లీ బాంబు పేలుడుతో కేంద్రం అప్రమత్తం

**విమానాశ్రయాల్లో హై సెక్యూరిటీ అమలు**

**ప్రధాన నగరాల్లో నిఘా కట్టుదిట్టం**

దేశ రాజధాని ఢిల్లీ బాంబు పేలుడుతో కేంద్రం అప్రమత్తమైంది. ఈ మేరకు దేశంలో హైఅలర్ట్ ప్రకటించింది. ఢిల్లీ సహా ఉత్తరప్రదేశ్, రాజస్థాన్, మహారాష్ట్ర, ఉత్తరాఖండ్, పంజాబ్, హర్యానా, జమ్ము కశ్మీర్, బీహార్ సహా పలు రాష్ట్రాల్లో హై అలర్ట్ ప్రకటించింది. ముంబై, కోల్‌కతా, బెంగళూరు, చెన్నై, హైదరాబాద్, జైపూర్ వంటి ప్రధాన నగరాల్లో భద్రతా దళాలు నిఘాను పెంచాయి.
పేజి 2లో ▶



## సిట్ విచారణకు హాజరైన తితిదే మాజీ ఈవో ధర్మారెడ్డి



తిరుపతి: తిరుమల కల్తీ నెయ్యి కేసులో విచారణను సిట్ వేగవంతం చేసింది. వైకాపా అధికారంలో ఉండగా తితిదే ఈవోగా పనిచేసిన ధర్మారెడ్డిని సిట్ అధికారులు విచారించారు. తిరుపతిలోని సిట్ కార్యాలయంలో విచారణకు ఆయన హాజరయ్యారు. ధర్మారెడ్డి ఈవోగా ఉన్న సమయంలో పెద్ద ఎత్తున నెయ్యి కల్తీ జరిగినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో పలు అంశాలపై ఆయన్ను అధికారులు ప్రశ్నిస్తున్నారు. గతంలో తితిదే ఛైర్మన్‌గా పనిచేసిన వైవీ సుబ్బారెడ్డికి కూడా సిట్ నోటీసులు ఇచ్చి విచారించనున్నట్లు తెలుస్తోంది.



## మొంథా తుపాను నష్టం.. సీఎంతో కేంద్ర బృందం భేటీ




## బీజాపూర్‌లో భారీ ఎన్‌కౌంటర్.. ఆరుగురు మావోయిస్టుల మృతి



చర్ల: ఛత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్ జిల్లాలో భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. నేషనల్ పార్కు అడవుల్లో భద్రతా బలగాలతో జరిగిన ఎదురు కాల్పుల్లో ఆరుగురు మావోయిస్టులు మృతి చెందారు.
పేజి 2లో ▶

# ఇంటికో పారిశ్రామికవేత్త ఉండాలనేది మా లక్ష్యం: సీఎం చంద్రబాబు



- రెవెన్యూ సమస్యలు పరిష్కరించే బాధ్యత తనదని పేర్కొన్నారు.
- ఈ ఏడాది లక్ష మంది మహిళలను వ్యవస్థాపకులుగా తీర్చిదిద్దుతామన్నారు.
- వినూత్న ఆలోచనలతో కొత్త పరికరాలను విద్యార్థులు తయారుచేయాలని సూచించారు.
- ప్రకాశం జిల్లా కనిగిరిలోని పెదఈర్లపాడులో సీఎం పర్యటించారు.
- ఇందులో భాగంగా ఎంఎస్ఎంఈ పార్కును ప్రారంభించారు.
- రాష్ట్ర వ్యాప్తంగా 50 ఎంఎస్ఎంఈ పార్కులకు వర్చువల్‌గా ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు.

కనిగిరి: ఇంటికో పారిశ్రామికవేత్త ఉండాలనేది తమ లక్ష్యమని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. రెవెన్యూ సమస్యలు పరిష్కరించే బాధ్యత తనదని పేర్కొన్నారు. ఈ ఏడాది లక్ష మంది మహిళలను వ్యవస్థాపకులుగా తీర్చిదిద్దుతామన్నారు. వినూత్న ఆలోచనలతో కొత్త పరికరాలను విద్యార్థులు తయారుచేయాలని సూచించారు. ప్రకాశం జిల్లా కనిగిరిలోని పెదఈర్లపాడులో సీఎం పర్యటించారు. ఇందులో భాగంగా ఎంఎస్ఎంఈ పార్కును ప్రారంభించారు. రాష్ట్ర వ్యాప్తంగా 50 ఎంఎస్ఎంఈ పార్కులకు వర్చువల్‌గా ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. ఇవాళ 329 ఎకరాల్లో 15 పారిశ్రామిక పార్కులను సీఎం ప్రారంభించారు. 587 ఎకరాల్లో మిగిలిన 35 ప్రభుత్వ, ప్రైవేటు ఎంఎస్ఎంఈ పార్కులకు శంకుస్థాపన చేశారు. బాపట్ల జిల్లా వేటపాలెం మండం నాయునపల్లిలో చేనేత పార్కుకూ వర్చువల్‌గా శంకుస్థాపన చేశారు పేజి 2లో ▶

## విశాఖలో సీఐఐ సదస్సు..

**పోలీసు ఉన్నతాధికారులతో హోం మంత్రి అనిత సమీక్ష**



అమరావతి: విశాఖలో సీఐఐ భాగస్వామ్య సదస్సు-2025 దృష్ట్యా పోలీసు ఉన్నతాధికారులతో హోం మంత్రి అనిత సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఫైర్ సేఫ్టీ అధికారులకు పలు సూచనలు చేశారు. ప్రముఖులు, ప్రతినిధులు ఉండే హోటళ్ల వద్ద భద్రతపై దృష్టి పెట్టాలన్నారు. విశాఖ నగరం డ్రోన్, సీసీ కెమెరాల పర్యవేక్షణలో ఉంటుందని, ఎస్‌డీఆర్ఎఫ్ బృందాలు సిద్ధంగా ఉండాలని మార్గనిర్దేశం చేశారు. శాఖల మధ్య సమన్వయానికి వాట్సప్ గ్రూప్ ఏర్పాటు చేయాలన్నారు. సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేసేవారిపై చర్యలు తీసుకోవాలన్నారు. ఆర్కే బీచ్, తెన్నేటి పార్కు, రుషికొండ తీరాల్లో గజఈతగాళ్లను సిద్ధంగా ఉంచాలన్నారు. ట్రాఫిక్ నిబంధనలపై ప్రజలకు ముందుగా తెలియజేయాలని సూచించారు.

## నలుగురు వ్యక్తుల ఆగడాలకు ఆటలాకుతాలం అవుతున్న గుడివాడ రైతు బజార్

**జనసముద్రం న్యూస్ గుడివాడ ప్రతినిధి. నవంబర్.11.**

గుడివాడ రైతు బజార్లో ఉన్న వెనకమల సందులో మొత్తం దారి అంతా ఆక్రమిస్తున్న ఈ నలుగురు వ్యక్తులు.

లాటరీలు వేసిన ఎవరికి వారికి షాపులు కేటాయించిన సరే వారికి కేటాయించిన షాపుల వద్ద కాకుండా ప్రజలు నడిచే మార్గాన్ని మొత్తాన్ని ఆక్రమించి వాళ్ళ వ్యాపారాన్ని సాగిస్తున్న ఈ నలుగురు వ్యక్తులు . వీరి వల్ల రైతు బజార్ లో ఉన్న అనేక చిరు వ్యాపారులు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

కొన్ని సందర్భాల్లో షాపులు కేటాయించటం కోసం వేసే లాటరీలను కూడా వేయనివ్వకుండా ఆపేస్తున్న ఈ నలుగురు వ్యక్తులు రైతుబజారు లోపల వీళ్ళకు ఇంత హవా కొనసాగుతుందంటే ఈవో దృష్టికి ఇది వెళ్లకుండానే జరుగుతుందా ఈవోకు వీళ్ళకు సత్సంబంధాలు లేకుండా ఇవన్నీ నడుస్తున్నాయా అనేది అందరికీ ఉన్న ఒక అనుమానం. ఒకవేళ ఈవోకు వీళ్లకు ఎటువంటి సంబంధం లేని పక్షంలో పలుమార్లు ఇదే విషయం ఈవో దృష్టికి వచ్చినా సరే ఈవో దీనిపైస్పందించకపోవటానికి వెనుక గల కారణాలేంటి.దీనికి సంబంధించి ఎవరి అండ చూసుకుని ఈవో వీళ్ళపై చర్యలు తీసుకోలేకపోతున్నారు తక్షణమే తెలియ చేయాల్సిన అవసరం ఉంది మరియు అదే విధంగా ఇకనైనా మార్కెట్ అధికారులు మేల్కొని ఎటువంటి ప్రలోభాలకు పోకుండా ఎవరి బెదిరింపులకు తలవంచకుండా ఈ వ్యక్తుల యొక్క ఆగడాలను అరికట్టించే విధంగా తక్షణమే చర్యలు తీసుకొని రైతు బజార్ లో ఉన్న చిరు వ్యాపారులు తమ వ్యాపారాలను సుఖంగా సాగించుకునే విధంగా చర్యలు చేపట్టాలి.దీనిపై తదుపరి కథనం మీ జనసముద్రం పేపర్ తదుపరి సంచికలో మా అభిమానులకు అందించడం జరుగుతుంది.




## ఇకపై ఏపీ ప్రజలకూ నేను మామనే: కేంద్రమంత్రి శివరాజ్‌సింగ్




## నెల్లూరులో కంటైనర్ లారీ బీభత్సం.. ముగ్గురి మృతి

నెల్లూరు: నెల్లూరులో కంటైనర్ లారీ బీభత్సం సృష్టించింది. చేపల లోడుతో వెళ్తున్న లారీ అదుపు తప్పి.. మినీ వ్యాను, 3 బైక్‌లతో పాటు ఓ చెట్టును ఢీకొట్టింది. పేజి 2లో ▶

## నేషనల్ ఎడ్యుకేషన్ డే వేడుకలలో పాల్గొన్న జగిత్యాల శాసనసభ్యులు





**జగిత్యాల నవంబర్ 11 జన సముద్రం జిల్లా ప్రతినిధి**
జగిత్యాల పట్టణంలో గొల్లపల్లి రోడ్డు లో తెలంగాణ మైనార్టీ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాల గర్ల్స్ జగిత్యాలలో ప్రముఖ స్వాతంత్ర్య సమర యోధుడు భారత ప్రభుత్వ తొలి విద్యాశాఖామంత్రి, మౌలానా అబుల్ కలాం ఆజాద్ గారి 137 జయంతినీ పురస్కరించుకుని మైనార్టీ వెల్ఫేర్ డే,నేషనల్ ఎడ్యుకేషన్ డే వేడుకలలో పాల్గొనీ,వివిధ విభాగాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను మెమెంటో అందజేసి,ఉత్తమ ఉపాధ్యాయులను సత్కరించిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్.
ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సుచిత్ర, నాయకులు అబ్దుల్ ఖాదర్ ముజాహిద్ ఖాన్ జియా,ఖాజిం అలీ,షోయబ్ ఉల్ హాక్,స్వామి రెడ్డి,ప్రభాత్ సింగ్ ఠాగూర్ యం ఏ ఆరిఫ్ ఫిరోజ్, జమీల్,సయ్యద్ గౌస్, ఫహీం,ఫుర్కాన్, అధ్యాపకులు, విద్యార్థులు,తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

## గుడివాడలో ఘనంగా జరిగిన సకలమాలదారుల భిక్షా కార్యక్రమం







**జనసముద్రం న్యూస్ గుడివాడ ప్రతినిధి. నవంబర్.11.**
గుడివాడలోని బంటుమిల్లి రోడ్ లో వేంచేసి ఉన్నటువంటి శ్రీ వీరాంజనేయ స్వామి వారి దేవస్థానంలో ఈరోజు హనుమాన్ భక్త బృందం వారి ఆధ్వర్యంలో హనుమాన్ మాలాదారులకు, సాంబశివ మాలాదారులకు, అయ్యప్ప స్వామి సకల మాలాదారులకు దేవస్థానం వచ్చు భక్తులకు భిక్ష ఏర్పాటు చేయడం జరిగింది.
ఈ మంగళవారం స్వాములకు మరియు భక్తులకు బిక్ష దాతలు శ్రీ గుడే శ్రీనివాస్, తుపాటి పార్థసారధి, పల్లపోతు మురళి(బీజేపీ నాయకులు), కందుకూరి కృష్ణ కిషోర్, కూరాకుల బాబీ, భావిశెట్టి రమణ అలాగే ఈ కార్తీకమాసంలో వచ్చేటటువంటి ప్రతి మంగళవారం ఇక్కడ శ్రీ వీరాంజనేయ స్వామి వారి దేవస్థానంలో బిక్ష ఏర్పాటు చేయడం జరుగుతుంది.
ఈ కార్యక్రమంలో హనుమాన్ భక్త బృందంసభ్యులు కొల్లటి వీరబాబు, దిమ్మిటి రాజేంద్ర వరప్రసాద్, రెడ్డి స్వామి, ఆవుల సురేష్ బాబు, కొల్లటి శివ, దిలీప్, సాయి, వంగురు ఆంజనేయులు, ఆకుల సుబ్రహ్మణ్యం, వేగే తరుణ్ మరియు భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## యర్రబాలెం లో జరిగిన ఎన్ సి డి సి డి 4.0 సర్వే పాల్గొన్న ఏఎన్ఎం , ఆశా వర్కర్

**జనసముద్రంన్యూస్, వెల్దుర్తి మండలం, నవంబర్ 11**



పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం వెల్దుర్తి మండలం పట్లవీడు పంచాయతీ లోని యర్రబాలెం గ్రామంలో మంగళవారం హెల్త్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో ఎన్ సి డి సిడి 4.0 సర్వే జరిగింది. ఈ సర్వే లో భాగంగా ఇంటింటికీ తిరిగి సర్వే చేయటం జరిగింది. ఈ సర్వే కార్యక్రమంలో ఏఎన్ఎం ఎల్.కోటేశ్వరమ్మ, ఆశా వర్కర్ యం.అంజలి పాల్గొన్నారు.

# బీజాపూర్‌లో భారీ ఎన్‌కౌంటర్.. ఆరుగురు మావోయిస్టుల మృతి

మొదటి పేజీ తరువాయి
ఘటనా స్థలిలో భారీగా ఆయుధసామగ్రిని భద్రతా బలగాలు స్వాధీనం చేసుకున్నాయి. ఈ మేరకు జిల్లా ఎస్పీ జితేంద్ర కుమార్ వెల్లడించారు.
నేషనల్ పార్క్ ప్రాంతంలో మావోయిస్టుల కదలికలు ఉన్నట్లు సమాచారం అందుకున్న బీజాపూర్, దంతెవాడ, డీఆర్‌జీ, ఎస్‌టీఎఫ్ సంయుక్త బృందం ఈ ఆపరేషన్ చేపట్టింది. ఎన్‌కౌంటర్ జరిగిన ప్రాంతంలో ఆటోమేటిక్ ఆయుధాలు ఇన్సాస్, స్టెన్‌గన్‌లు, 303 రైఫిళ్లు, ఇతర ఆయుధాలు, పేలుడు పదార్థాలను స్వాధీనం చేసుకున్నట్లు బీజాపూర్ ఎస్పీ జితేంద్రయాదవ్ తెలిపారు.
ఆ ప్రాంతంలో ఇంకా మావోయిస్టు కదలికలు ఉన్నట్లు తెలిసిందని, అదనపు బలగాలను అక్కడికి పంపుతున్నట్లు బస్తర్‌రేంజ్ ఐజీ సుందర్‌రాజ్ తెలిపారు. ఆపరేషన్ ఇంకా కొనసాగుతున్నట్లు పేర్కొన్నారు. మరోవైపు గరియాబంద్ జిల్లాలో నాలుగు గంటలపాటు ఎదురుకాల్పులు కొనసాగాయి. ఈ కాల్పుల నుంచి మావోయిస్టులు తప్పించుకోగా.. పెద్ద ఎత్తున ఆయుధ సామగ్రిని భద్రతాబలగాలు స్వాధీనం చేసుకున్నాయి.

# నెల్లూరులో కంటైనర్ లారీ బీభత్సం..

మొదటి పేజీ తరువాయి
ఈ ప్రమాదంలో ముగ్గురు మృతిచెందగా.. మరో ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి. నెల్లూరులోని ఎన్టీఆర్ నగర్ వద్ద జాతీయ రహదారిపై ఈ ఘటన చోటుచేసుకుంది. క్షతగాత్రులను ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. చెన్నై నుంచి విజయవాడవైపు వెళు న్న కంటైనర్ లారీ నియంత్రణ కోల్పోవడంతోనే ఈ ప్రమాదం జరిగినట్లు తెలుస్తోంది. మృతులను నజీమ్ మొహిద్దీన్ (67), షేక్ ముజాహిద్ అలీ (36), వి. సురేశ్ (36) గా గుర్తించారు. వీళ్లంతా నెల్లూరు రూరల్‌లోని సిరి గార్డెన్‌కు చెందినవారు. సంఘటన స్థలికి చేరుకున్న పోలీసులు రహదారిపై వాహనాలను తొలగించి.. రాకపోకలను పునరుద్ధరించారు. జిల్లా ఎస్పీ అజిత్ సంఘటన స్థలిని పరిశీలించారు. లారీ ముందు భాగం చెట్టుకు తగలడంతో నుజ్జునుజ్జయింది. ఈ ప్రమాదంపై మంత్రి నారాయణ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. రోడ్డు ప్రమాదాల నివారణకు కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని జిల్లా యంత్రాంగాన్ని ఆదేశించారు.

# ఇకపై ఏపీ ప్రజలకూ నేను మామనే:

మొదటి పేజీ తరువాయి
గుంటూరు (జిల్లా పరిషత్), కాకుమాను: ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ కలయిక అద్భుతమని కేంద్రమంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్ అన్నారు. ఆ ముగ్గురూ కలిసి రాష్ట్రాన్ని అభివృద్ధిలో ముందుకు తీసుకెళ్తున్నారని చెప్పారు. గుంటూరు జిల్లా వెంగళాయపాలెం చెరువు వద్ద వాటర్‌షెడ్ పథకం కింద రూ.1.20కోట్లతో చేపట్టిన పనులను కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, రాష్ట్ర మంత్రి కందుల దుర్గేష్, ఎమ్మెల్యేలతో కలిసి ఆయన పరిశీలించారు. తొలుత శివరాజ్‌సింగ్‌తో కలిసి పెమ్మసాని చంద్రశేఖర్, కందుల దుర్గేష్ పూజలు చేశారు. అనంతరం పైలాన్‌ను కేంద్రమంత్రులు ఆవిష్కరించారు. ఆ తర్వాత అక్కడ మొక్కలు నాటారు. ఈ సందర్భంగా శివరాజ్‌సింగ్ మాట్లాడారు.
“వెంగళాయపాలెం చెరువు పునరుద్ధరణ చూశాక నాకు చాలా సంతోషం వేసింది. పురాతన చెరువును అత్యాధునికంగా తీర్చిదిద్దారు. దీని ద్వారా ఈ ప్రాంతంలో భూగర్భ జలాలు పెరుగుతాయి. పశువులకు తాగునీరు లభిస్తుంది. మత్స్య సంపద పెంచడానికి, బోటింగ్ సౌకర్యానికి చెరువును ఉపయోగించవచ్చు. వాకింగ్ ట్రాక్, ఓపెన్ జిమ్, ఓపెన్ థియేటర్ వంటివి ప్రజలకు ఆనందాన్ని ఆరోగ్యాన్ని పంచుతాయి. తక్కువ ఖర్చుతో ఇన్ని సౌకర్యాలు కల్పించిన పెమ్మసాని చంద్రశేఖర్, బూర్ల రామాంజనేయులకు అభినందనలు. దిల్లీ పేలుళ్ల ఘటనలో మృతిచెందిన వారికి ఈ వేదిక నుంచి నివాళులర్పిస్తున్నా. కేంద్రమంత్రి హోదా కంటే ప్రజలకు సేవ చేయడం కోసమే ఇక్కడికి వచ్చా. ప్రజా సేవ దైవ పూజగా భావిస్తా. మధ్యప్రదేశ్‌లో ప్రజలు నన్ను మామ అంటారు. ఇకపై ఏపీ వారికి కూడా నేను మామనే. దేశవ్యాప్తంగా ఇదే తరహాలో చెరువుల పునరుద్ధరణ చేస్తామని మాటిస్తున్నా” అని శివరాజ్‌సింగ్ చౌహాన్ అన్నారు. కార్యక్రమంలో కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్‌తో కలిసి ఏపీ టెక్నాలజీ సర్వీసెస్ ఛైర్మన్ మన్నవ మోహనకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## నవీన్ యాదవ్‌కు భారీ మెజార్టీ ఖాయం: పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్‌గౌడ్



హైదరాబాద్: జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో...పోలింగ్ జరిగిన తీరు, క్షేత్ర స్థాయిలో తమ పార్టీ కార్యకర్తలు, నాయకులు చెబుతున్న సమాచారం మేరకు కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్‌కు భారీ మెజారిటీ వస్తుందని పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ తెలిపారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక పోలింగ్ సరళిపై ఆయన స్పందించారు. చాలా ప్రశాంతంగా ఉప ఎన్నిక జరిగిందన్నారు. ప్రజలు పెద్ద ఎత్తున తమ అభ్యర్థి నవీన్ యాదవ్‌కు మద్దతు ఇచ్చినట్లు క్షేత్రస్థాయి పరిస్థితులు స్పష్టం చేస్తున్నట్లు చెప్పారు. కాంగ్రెస్ పార్టీకి, అభ్యర్థికి మద్దతు ఇచ్చినట్లుగా అక్కడ ఉన్న తమ నాయకుల ద్వారా తెలుస్తోందని పేర్కొన్నారు. ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ కోసం కష్టపడిన ప్రతి ఒక్కరికీ మహేశ్ కుమార్ గౌడ్ ధన్యవాదాలు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి... రెగ్యులర్‌గా పర్యవేక్షిస్తూ అందరికీ సలహాలు, సూచనలు ఇస్తూ ముందుకు నడిపించారని కొనియాడారు. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ ఛైర్మన్లు, మహిళ కాంగ్రెస్, యువజన కాంగ్రెస్, ఎన్ఎస్‌యూఐ విభాగాలతోపాటు సీనియర్ నాయకులు అందరూ ప్రభుత్వ పథకాలను జనంలోకి తీసుకెళ్లడంలో విజయవంతం అయ్యారన్నారు. తాము అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో ప్రజలు సంతోషంగా ఉండటంతో.. తమ అభ్యర్థికి పెద్ద ఎత్తున మద్దతు ఇచ్చినట్లు ఆయన వెల్లడించారు. భారీ మెజారిటీతో తమ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుస్తారని ధీమా వ్యక్తం చేశారు.

## ముగిసిన జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక పోలింగ్.. 14న ఓట్ల లెక్కింపు

హైదరాబాద్: జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక పోలింగ్ ముగిసింది. సాయంత్రం 6గంటల వరకు క్యూలో ఉన్నవారికి.. ఓటు వేసేందుకు అధికారులు అవకాశం కల్పించారు. ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్(భారత రాష్ట్ర సమితి) మృతితో ఉప ఎన్నిక నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. 58 మంది అభ్యర్థులు బరిలో ఉన్నా.. ముగ్గురి మధ్యే ప్రధాన పోటీ ఉంది. భారత రాష్ట్ర సమితి తరఫున మాగంటి గోపీనాథ్ భార్య సునీత, కాంగ్రెస్ పక్షాన నవీన్ యాదవ్, భాజపా తరఫున లంకల దీపక్‌రెడ్డి పోటీ చేస్తున్నారు. గెలుపుపై ఎవరికి వారు ధీమాగా ఉన్నారు. ఎన్నికను అధికార పార్టీ, ప్రతిపక్షాలు ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్నాయి. నియోజకవర్గంలోని రాజకీయ పరిణామాలు, ఓటర్లు ఇచ్చే తీర్పుపై రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ ఆసక్తి నెలకొంది. ఈ నెల 14న ఓట్ల లెక్కింపు జరగనుంది.

# బాంబు దాడి నిందితులను వదలబోం

మొదటి పేజీ తరువాయి
అమాయకుల ప్రాణాలు తీసిన వారిని ఎట్టిపరిస్థితుల్లో నూ వదలబోమని దేశ ప్రజలకు హామీ ఇస్తున్నట్లు పేర్కొన్నారు. పేలుడులో ప్రాణాలు కోల్పోయిన మృతుల కుటుంబాలకు సంతాపం తెలిపారు. గాయపడినవారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ప్రస్తుతం ప్రధాని నరేంద్ర మోదీ భూటాన్ పర్యటనలో ఉన్నారు. ఆ దేశ రాజధాని థింపులో జరిగిన ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ ప్రధాని ఈ వ్యాఖ్యలు చేశారు. బాంబు పేలుడు వెనక ఉన్న కుట్రదారులను వదలబోమని.. బాధ్యులందరినీ చట్టం ముందు నిలబెడతామన్నారు. ఈ ఘటనపై దర్యాప్తు చేస్తున్న ఏజెన్సీలతో నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నట్లు తెలిపారు. ఢిల్లీ పేలుడు మనసు కలిచి వేసిందన్నారు. భూటాన్ పర్యటనలో ఉన్న మోడీ.. ఢిల్లీ పేలుడుపై స్పందిస్తూ ఆవేదన వ్యక్తం చేశారు. చాలా బాధాకరమైన హృదయంతో భూటాన్ వచ్చాను. బాధితుల దు:ఖాన్ని అర్థం చేసుకున్నాం. బాధితులకు న్యాయం జరిగేలా చూస్తాం. ఢిల్లీ బాంబ్ పేలుడు సూత్రధారులను విడిచిపెట్టబోం. కుట్రదారులను చట్టం ముందు నిలబెడతాం. ఇప్పటికే ఉగ్ర కుట్ర మూలాలను గుర్తించాం. ఢిల్లీ ఘటనపై ఎప్పటికప్పుడు సమీక్షిస్తూనే ఉన్నాం. పేలుడుపై అర్ధరాత్రి వరకు సమీక్షలు చేస్తూనే ఉన్నాం. బాధితుల వెంట దేశమంతా ఉందని మోడీ తెలిపారు. రెండు రోజుల పర్యటన కోసం ప్రధాని మోడీ మంగళవారం ఉదయం భూటాన్ వెళ్లారు. పర్యటన ముగించుకుని బుధవారం ఢిల్లీకి చేరుకోనున్నారు. అనంతరం రేపు సాయంత్రం 5:30 గంటలకు కేబినెట్ సమావేశం కానుంది. ఈ సందర్భంగా పలు కీలక నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉంది.

## ఢిల్లీ బాంబు పేలుడుతో కేంద్రం అప్రమత్తం

మొదటి పేజీ తరువాయి
అంతేకాదు దేశంలోని అన్ని విమానాశ్రయాల్లో భద్రతను కట్టుదిట్టం చేశారు. మూడు రోజులపాటూ విమానాశ్రయాల్లో హై సెక్యూరిటీ కొనసాగనుంది. ప్రతి ఒక్క ప్రయాణికుడినీ క్షుణ్ణంగా తనిఖీ చేయాలని కేంద్రం ఆదేశించింది. ముఖ్యంగా ఎయిర్‌పోర్ట్ పార్కింగ్‌పైనా దృష్టి పెట్టాలని ఆదేశాలు జారీ చేసింది. కేంద్రం ఆదేశాలతో అన్ని రాష్టాల్లోని అధికారులు అప్రమత్తమయ్యారు. ఎయిర్‌పోర్ట్స్ మాత్రమే కాకుండా బస్టాండ్స్, ప్రభుత్వ కార్యాలయాలూ, రద్దీ ప్రదేశాల్లో భద్రతను కట్టుదిట్టం చేశారు. మరోవైపు దేశ సరిహద్దుల్లోనూ హైఅలర్ట్ కొనసాగుతోంది. దేశరాజధాని ఢిల్లీలో హై అలర్ట్ కొనసాగుతోంది. చారిత్రాత్మక ఎర్రకోట సమీపంలోని మెట్రో స్టేషన్ దగ్గర ఉన్న సుభాష్ మార్గ్ ట్రాఫిక్ సిగ్నల్ వద్ద సోమవారం సాయంత్రం 7 గంటల ప్రాంతంలో భారీ పేలుడు సంభవించిన విషయం తెలిసిందే. ఈ ఘటనలో 9 మంది దుర్మరణం పాలవ్వగా, 20 మందికి గాయాలయ్యాయి. ఈ దుర్ఘటనతో అధికారులు అప్రమత్తమయ్యారు. ఢిల్లీ వ్యాప్తంగా భద్రతను కట్టుదిట్టం చేశారు. రైల్వే స్టేషన్లు, మెట్రో స్టేషన్లు, బస్ స్టేషన్లు, ఎయిర్‌పోర్ట్స్, ప్రభుత్వ కార్యాలయాలు, ప్రధాన మార్కెట్లలో ముమ్మరంగా తనిఖీలు చేస్తున్నారు. మరోవైపు తాజా ఘటనతో లాల్ ఖిలా మెట్రో స్టేషన్ ను అధికారులు తాత్కాలికంగా మూసివేశారు. భద్రతా కారణాల దృష్ట్యా లాల్ ఖిలా మెట్రో స్టేషన్‌ను తాత్కాలికంగా మూసివేస్తున్నట్లు ఢిల్లీ మెట్రో రైల్ కార్పొరేషన్ ప్రకటించింది. ఈ మేరకు ఎక్స్ వేదికగా పోస్టు పెట్టింది. మరోవైపు దాడి ఘటనపై ఢిల్లీ క్రైమ్ బ్రాంచ్, స్పెషల్ బ్రాంచ్, ఎన్‌సీజీ, ఎన్ఐఏ అధికారులు దర్యాప్తు ముమ్మరం చేశారు. మెట్రో స్టేషన్ సమీపంలోని సీసీటీవీ దృశ్యాలను పరిశీలిస్తున్నారు.

# ఇంటికో పారిశ్రామికవేత్త ఉండాలనేది మా లక్ష్యం: సీఎం చంద్రబాబు

మొదటి పేజీ తరువాయి
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. “రాష్ట్రాభివృద్ధిలో ప్రజలను భాగం చేస్తున్నాం. రాజధాని కోసం 29 వేల మంది రైతులు 33 వేల ఎకరాలు ఇచ్చారు. వారు ఇచ్చిన భూమిని అభివృద్ధి చేసి వారికి అప్పగిస్తున్నాం. రాష్ట్రంలోని వనరులను సద్వినియోగం చేసుకోవాలి. ప్రతి 50 కిలోమీటర్లకు ఒక పోర్టు నిర్మిస్తాం. రాష్ట్రానికి అనేక పెట్టుబడులు తీసుకొచ్చాం. సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలనతో ఏపీ బ్రాండ్‌ను మళ్లీ తీసుకొస్తున్నాం. పెట్టుబడులు తీసుకొచ్చి 20 లక్షల ఉద్యోగాలు ఇస్తామన్నాం. 20 లక్షల ఉద్యోగాలంటే చాలా మంది అవహేళన చేశారు. ఇప్పటికే చాలా కంపెనీలు ముందుకు వచ్చాయి. ఈ వారమంతా పెట్టుబడుల వెల్లువ కొనసాగుతోంది. పెట్టుబడులతో పాటు ఉద్యోగావకాశాలు పెరుగుతాయి. కష్టపడి పనిచేసే అద్భుత యువత ఏపీలో ఉంది. గత వైకాపా పాలనలో పారిశ్రామికవేత్తలను బెదిరించడంతో వారు పారిపోయారు” అని చంద్రబాబు అన్నారు.

# మొంథా తుపాను నష్టం.. సీఎంతో కేంద్ర బృందం భేటీ

మొదటి పేజీ తరువాయి
అమరావతి: ఇటీవల సంభవించిన ‘ మొంథా’ తుపాను నష్టాన్ని అంచనా వేసేందుకు ఏపీలో పర్యటిస్తున్న కేంద్ర బృందం సీఎం చంద్రబాబును కలిసింది. కేంద్ర హోంశాఖ సంయుక్త కార్యదర్శి నేతృత్వంలో కోనసీమ, తూర్పుగోదావరి, ఏలూరు, కృష్ణా, ప్రకాశం, బాపట్ల జిల్లాల్లో పర్యటించిన కేంద్ర బృందం నష్టాన్ని అంచనా వేసింది. తుపాను నష్టంపై ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి మధ్యంతర నివేదిక అందజేసింది. రూ.5,267 కోట్ల మేర తుపాను నష్టం వాటిల్లినట్లు నివేదికలో పేర్కొంది. తక్షణ సాయంగా రూ.2,622 కోట్లు ఇవ్వాలని కేంద్రాన్ని కోరింది. బాధిత కుటుంబాలకు తక్షణ ఆర్థికసాయం ఇచ్చినట్లు కేంద్ర బృందానికి ప్రభుత్వం వెల్లడించింది. రూ.3.36 లక్షల కుటుంబాలకు రూ.3 వేల చొప్పున ఇచ్చినట్లు రాష్ట్ర ప్రభుత్వం తెలిపింది.

## జూబ్లీహిల్స్‌లో గెలుపు ఎవరిది?.. ఎగ్జిట్ పోల్స్ అంచనాలివే..

మొదటి పేజీ తరువాయి




ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్(భారత రాష్ట్ర సమితి) మృతితో ఉప ఎన్నిక నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. 58 మంది అభ్యర్థులు బరిలో ఉన్నా.. ముగ్గురి మధ్యే ప్రధాన పోటీ ఉంది. భారత రాష్ట్ర సమితి తరపున మాగంటి గోపీనాథ్ భార్య సునీత, కాంగ్రెస్ పక్షాన నవీన్ యాదవ్, భాజపా తరఫున లంకల దీపక్‌రెడ్డి పోటీ చేస్తున్నారు. గెలుపుపై ఎవరికి వారు ధీమాగా ఉన్నారు. ఎన్నికను అధికార పార్టీ, ప్రతిపక్షాలు ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్నాయి. నియోజకవర్గంలోని రాజకీయ పరిణామాలు, ఓటర్లు ఇచ్చే తీర్పుపై రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ ఆసక్తి నెలకొంది.

# ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్,నవంబర్11:**

ప్రభుత్వ పథకాలను ప్రజలు చేసుకోవాలనిఒంటిమిట్ట మండలం లోని సొంత ఇల్లు ఒంటిమిట్ట మండల తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత ఎస్ గఫార్ రహిమాన్ విజ్ఞప్తి చేశారు. ఒంటిమిట్టలో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఇల్లు లేని వారు పి. ఎం. ఎ. వై. పథకం ద్వారా ఇంటి కొరకు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. కూటమి ప్రభుత్వం మరో అవకాశం కల్పిస్తూ, నవంబర్ 30 వ తేదీ వరకు అవకాశం ఇచ్చింది. ఈ అవకాశాన్ని ఇల్లు లేని వారు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. అంతే కాకుండ స్మార్ట్ రేషన్ కార్డులు తీసుకున్నవారు తప్పకుండ ఈ.కె.వై.సి. చేయించుకోవాలని వేలి ముద్ర



ద్వారా కార్డుదారుని ధ్రువీకరించే ప్రక్రియ. దీంతో నకిలీ రేషన్ కార్డులను పూర్తిగా తొలగించడానికి ఈ.కె. వై.సి. తప్పనిసరిగా చేయాలి. ఈ. కె. వై.. సి. గ్రామ సచివాలయం లో కానీ, రేషన్ డీలర్ వద్దకు వెళ్లి చేసుకోవచ్చుఅని ఆయన తెలిపారు. ప్రభుత్వం మరో అవకాశం కల్పిస్తూ, తల్లికి వందనం పథకం లో కొంతమంది తల్లులకు డబ్బులు పడలేదని ప్రభుత్వం గుర్తించి, అన్ని అర్హతలు ఉండి డబ్బు పడని తల్లుల బ్యాంక్ ఖాతాలవివరాలను సరిచేసుకొవాలని, ఆధార్ కార్డు కు బ్యాంక్ అకౌంట్ కు లింకు ఉండాలి, మీ బ్యాంక్ ఖాతా నెంబర్ లేదా IFSC కోడ్ మారినట్లయితే వెంటనే బ్యాంక్ శాఖను, సచివాలయసిబ్బంది వారిని సంప్రదిచాలనికోరారు. ప్రభుత్వం నవంబర్ 13,2025 లోపు అప్డేట్ చేసుకోవడానికి అవకాశం కల్పించందని ఈ అవకాశాన్ని తల్లికి వందనం డబ్బులు పడని తల్లులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన ఒక ప్రకటనలో తెలిపారు.

# గన్నవరం పిఆర్ కె ఫౌండేషన్ నుండి నిరుపేదలకు చేయూత

**గన్నవరం నవంబర్ 11(జనసముద్రం ప్రతినిధి సురేష్)**

కృష్ణాజిల్లా, గన్నవరం నియోజకవర్గంలో ఆర్థిక సహాయంతో దూసుకుపోతున్న పిఆర్ కె ఫౌండేషన్బీ రేపల్లి వెంకటేశ్వరరావుకు బడ్డీకొట్టు పంపిణీ ?కృష్ణా జిల్లా,ఆముదాలపల్లినిరుపేదలకు, ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న వారికి అండగా నిలుస్తూ పిఆర్ కె ఫౌండేషన్ మరో ముందడుగు వేసింది. గన్నవరం నియోజకవర్గంలో సేవా కార్యక్రమాలను దూకుడుగా కొనసాగిస్తున్న ఈ ఫౌండేషన్, ఉంగుటూరు మండలం ఆముదాలపల్లిలో ఆర్థిక సహాయంగా ఒక బడ్డీకొట్టును పంపిణీ చేసింది.తెలుగుదేశం



పార్టీకి చెందిన రేపల్లీ వెంకటేశ్వరావు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న విషయం పిఆర్ కె ఫౌండేషన్ దృష్టికి వెళ్ళగా, వెంటనే స్పందించిన ఫౌండేషన్ అధినేత పారా రామకృష్ణ ఆయనకు బడ్డీకొట్టును అందజేశారు.ఈ బడ్డీకొట్టు పంపిణీ కార్యక్రమాన్ని మాజీ ఎమ్మెల్యే దాసరి బాలవర్ధన రావు చేతుల మీదుగా రిబ్బన్ కట్ చేసి పారా రామకృష్ణ ప్రారంభించారు.ఈ సందర్భంగా జరిగిన ప్రారంభోత్సవ కార్యక్రమంలో గన్నవరం సర్పంచ్ నిడమర్తి సౌజన్య, తెలుగుదేశం నాయకులు గుత్తా అనిల్ బాబు, దాసరి వెంకట రంగారావు, వెంకటరత్నం, సీతారామయ్య, బిజెపి నాయకులు నిడమర్తి నాగేశ్వరావు, గ్రామ స్థానికులు పాల్గొన్నారు. నిరుపేదలకు ఆర్థికంగా చేయూతనిస్తున్న పిఆర్ కె ఫౌండేషన్ను పలువురు నాయకులు, గ్రామస్తులు అభినందించారు.

# హాస్టల్ విద్యార్థునులకు దోమతెరలు, కూలింగ్ వాటర్ టిన్నుల అందజేత

**గన్నవరం, నవంబర్ 11(జనసముద్రం ప్రతినిధి సురేష్)**

కృష్ణా జిల్లా, గన్నవరం మండలం, గన్నవరం మానవతా సేవా సంస్థ ఆధ్వర్యంలో మండలంలోని దావాజీగూడెం బాలికల హాస్టల్ 1 విద్యార్థినులకు 15 దోమతెరలు, 3 కూలింగ్ వాటర్ టిన్నులు, 6 ఆల్ అవుట్ మిషన్లు, 6 రీఫిల్లు మంగళవారం అందజేశారు. అంతకుముందు మానవత సంస్థ ప్రతినిధులు విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. విద్యార్థులు ఇష్టపడి చదవాలని, జీవితంలో ఉన్నత స్థితికి ఎదిగి తల్లిదండ్రుల ఆకాంక్షలను నెరవేర్చాలని కోరారు. ప్రభుత్వ సౌకర్యాలను, స్వచ్ఛంద సంస్థల సేవలను ఉపయోగించుకొని ఆరోగ్యకరమైన వాతావరణంలో చదువు కొనసాగించాలని కోరారు. సమావేశానికి మానవత చైర్మన్ మదుపల్లి బాలకృష్ణమూర్తి



అధ్యక్షత వహించారు. సంస్థ అధ్యక్షులు వీసం ప్రసాదరావు, కన్వీనర్ కర్ర వరప్రసాద్, ఆర్థిక శాస్త్ర పూర్వ అధ్యాపకులు జి వెంకట్రావు, పాలిటెక్నిక్ కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ వివి కృష్ణమోహన్, బెంగళూరు ఎయిర్ పోర్ట్ మాజీ డైరెక్టర్ ముక్కామల సుబ్బారావు, తదితరులు మాట్లాడారు. సంస్థ ఉపాధ్యక్షులు పువ్వుల ఆదినారాయణ, సహాయ కార్యదర్శి వడ్లమూడి వెంకటేశ్వరరావు, కోశాధికారి పొట్లూరు రామకృష్ణ, సభ్యులు కనకాల వెంకటేశ్వరరావు, దొడ్ల కుమార్, తదితరులు పాల్గొన్నారు. సహాయ సాంఘిక సంక్షేమ అధికారిణి శోభా గన్నవరం మానవతా సంస్థకు ధన్యవాదాలు తెలిపారు.

# ప్రభుత్వ సబ్సిడీ ఉలవలను ప్రతి రైతు వినియోగించుకోవాలి

## యర్ర గొల్ల రెడ్డెయ్య యాదవ్, పోలి రెడ్డి సుబ్బారెడ్డిలి

**లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ నవంబర్ 11**

లక్కిరెడ్డి పల్లె మండలం కే యస్ ర్ పల్లె పంచాయతీ నందు మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఆయన సోదరులు మండి పల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి సూచనల మేరకు రైతులకు ప్రభుత్వ రాయితీ ఉలవలను పంపిణీ చేసిన అటవి శాఖ కార్పొరేషన్ డైరెక్టర్ యర్ర గొల్ల రెడ్డెయ్య యాదవ్,టిడిపి నాయకులు, మాజీ డిసిసి బ్యాంక్ డైరెక్టర్ పోలి రెడ్డి సుబ్బారెడ్డి వారు మాట్లాడుతూ ప్రతి రైతు ప్రభుత్వం రాయితీ ఉలవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు కూటమి ప్రభుత్వం రైతు పక్షపాతి అని ఇప్పటికే రైతులకు కావలసిన విత్తనాలను సబ్సిడీ రూపంలో క్రితం లో కూడా ఇచ్చారని ఇప్పుడు



మళ్లీ వర్షాలు కురవడంతో లక్కిరెడ్డిపల్లి మండలానికి 300 క్వింటాళ్ల వరకు అందుబాటులో ఉన్నాయని ప్రతి గ్రామ సచివాలయం దగ్గర వ్యవసాయ శాఖ సిబ్బంది రైతులు అందిస్తారని తెలియజేశారు ఈ కార్యక్రమంలో పాపయ్య, సిద్ధక వెంకట్రామి రెడ్డి, జయరామ,దేవేంద్రనాద్ రెడ్డి ,జనార్ధన్ రెడ్డి,మాజీ డీలర్ రామయ్య,గురుమూర్తి,బడుగు వాసు, కొత్తపల్లి యోగంజి నెయులు,



వీరాంజనేయులు, వెంకట్రామిరెడ్డి,ధర్మారెడ్డి, ఆరిఫ్,బాబు స్టూడియో విజయ భాస్కర్, వెంకటసుబ్బారెడ్డి గోర, ముక్తార్ అహ్మద్,పటాన్ సాదుల్లా, భాస్కర్ ,ఆంజనేయులు, శివ,నాగరాజు, మూర్తి రామాంజనేయులు ,కృష్ణారెడ్డి, రామసుబ్బారెడ్డి, బగుడు గంగయ్య ,గల్లా సుబ్బయ్య, మూర్తి వెంకటరమణ , పత్తి గంగయ్య, జింక హరి,రెడ్డి శేఖర్ , శివప్రసాద్ రెడ్డి,ప్రభాకర్ , నగళ్ళ రాములు, నాగరాజు, జగన్ రెడ్డి,నారాయణ, బుజ్జి ,తదితరులు పాల్గొన్నారు

# వెనుకబడిన పల్నాడు వాసిగా గర్వపడుతున్నాను..!

## ఏపీ ఎస్సీ కమిషన్ మెంబర్ గా అవకాశం పెద్దల వరం..! : మేకల భిక్షం అలియాస్ దాసు

**జనసముద్రంన్యూస్, దుర్గి , నవంబర్ 11**

వెనుకబడిన పల్నాడువాసిగా దక్కిన గౌరవప్రదమైన పదవికి తానేంతగానో గర్వపడుతున్నానని ఏపీ ఎస్సీ కమిషన్ మెంబర్ గా ఎంపికాబడిన మేకల భిక్షం అలియాస్ దాస్ మంగళవారం ఓ ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. కోటి మందిలో ఒక్కరిని మాత్రమే వరించే రాజ్యాంగబద్ధమైన ఎస్సీ కమిషన్ లో తనకు చోటు కల్పించడం దేవుడిచ్చిన వరంలా భావిస్తున్నాని స్పష్టం చేశారు. ఈ పదవి



బాధ్యతలకు ఎంపిక చేసిన ఏపీ ముఖ్యమంత్రి మాన్యశ్ నారా చంద్రబాబు నాయుడు కి, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కి,ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ కి ఈ సందర్భంగా ఆయన ధన్యవాదాలు తెలిపారు. అలానే పదవికి పూర్తిస్థాయిలో సహాయ సహకారాలు అందించి,



ప్రోత్సహించిన మాచర్ల శాసన సభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డికి ఎంతగానో రుణపడి ఉంటానని మేకల పేర్కొన్నారు. అలానే తాను ఈ స్థాయికి రావడానికి వెన్నంటే ఉండి ముందుకు నడిపించిన తెలుగుదేశం, జనసేన, బీజేపీ నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు, శ్రేయోభిలాషులకు, బంధుమిత్రులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# ఆత్మ నిర్భర్ భారత్ -భారత్ సంకల్ప అభియాన్, ప్రతి ఇంట్లో స్వదేశీ-ఇంటింటా స్వదేశీ బిక్కవోలులో ప్రారంభం

**జనసముద్రంన్యూస్:బిక్కవోలునవంబర్:11**



అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి ఆదేశాల మేరకు ఆత్మ నిర్భర్ భారత్ సంకల్ప అభియాన్ మరియు ప్రతి ఇంట్లో స్వదేశీ %-% ఇంటింటా స్వదేశీ కార్యక్రమం బిక్కవోలు గ్రామంలో ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమానికి బిక్కవోలు మండల అధ్యక్షుడు గుడిమెట్ల దుర్గారెడ్డి అధ్యక్షత వహించారు.ముఖ్య అతిథులుగా తూర్పుగోదావరి జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు మల్లిడి సురేందర్ రెడ్డి, మండల ఇన్చార్జి హేమ తులసి,బిక్కవోలు ఎంపీపీ తేతల సుమ హాజరయ్యారు.
కార్యక్రమంలో త్రీమెన్ కమిటీ సభ్యులు ఓ.వి. కృష్ణ,భోగాది వెంకటరమణ, వడ్లమూరి లక్ష్మి ,అలాగే భారతీయ జనతా పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.దేశీయ ఉత్పత్తుల వినియోగాన్ని ప్రోత్సహించి, స్వావలంబన వైపు ప్రతి కుటుంబం అడుగులు వేయాలని ఈ కార్యక్రమంలో పిలుపునిచ్చారు.

# మానవత్వంతో ఆపన్న హస్తం: అనారోగ్యంతో బాధపడుతున్న వ్యక్తికి వై.ఎన్.ఆర్ చారిటీస్ ఆర్థిక సహాయం

**గూడవల్లి, నవంబర్ 11 (జనసముద్రం ప్రతినిధి సురేష్)**

కృష్ణాజిల్లా, గన్నవరం మండలం, యూరినరీ బ్లాడర్ బ్లాకేజ్ వ్యాధితో బాధపడుతున్న గన్నవరం నియోజకవర్గం,గూడవల్లి సమీపంలోని జక్కుల నెక్కలం గ్రామానికి చెందిన కొక్కిలిగడ్డ వెంకటేశ్వరరావుకు ఆపరేషన్ నిమిత్తం మంగళవారం నాడు వై.ఎన్.ఆర్ చారిటీస్ తరపున ఆర్థిక సహాయం అందింది.
వివరాల్లోకి వెళ్తే.అనారోగ్యంతో ఇబ్బంది పడుతున్న వెంకటేశ్వరరావు పరిస్థితిని



గూడవల్లి గ్రామ ప్రెసిడెంట్ కొలుస్సు వేణుగోపాల్,గూడవల్లి మాజీ టీడీపీ గ్రామ అధ్యక్షులు విజవర్మ వై.ఎన్.ఆర్ చారిటీస్ ఛైర్మన్ యలమంచిలి జయప్రకాశ్ కి తెలియజేశారు.
దీనికి తక్షణమే స్పందించిన యలమంచిలి జయప్రకాశ్,స్వయంగా గూడవల్లిలోని విజవర్మ ఇంటికి వెళ్లి,అనారోగ్యంతో ఉన్న కొక్కిలిగడ్డ వెంకటేశ్వరరావు కి చికిత్స నిమిత్తం ?10,000/- (పది వేల రూపాయలు) ఆర్థిక సహాయాన్ని అందించారు.
ఈ సందర్భంగా వై.ఎన్.ఆర్ చారిటీస్ ఛైర్మన్ యలమంచిలి జయ అందించిన డొనేషన్ను స్థానిక ప్రజలు, అభిమానులు అభినందించారు.
ఈ కార్యక్రమంలో గూడవల్లి ప్రెసిడెంట్ కొలుస్సు వేణుగోపాల్,గూడవల్లి మాజీ టీడీపీ గ్రామ అధ్యక్షులు విజవర్మ,డొనేపూడి వెంకటరావు,ఉప సర్పంచ్ దేవరపల్లి అరవిందు,శాస్త్రి,మాదు బోసుబాబు, పిన్ని బోయిన వెంకట్రావు,స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# గుణదల అంబిటస్ వరల్డ్ స్కూలులో

## షేడ్స్ వార్షికోత్సవ వేడుక - 2025

**విజయవాడ(నవంబర్ 11) జన సముద్రం ప్రతినిధి**

**ఉమ్మడి కృష్ణాజిల్లా,విజయవాడ :-**

గుణదలలో అంబిటస్ వరల్డ్ స్కూలులో షేడ్స్ వార్షికోత్సవ వేడుక 2025 కార్యక్రమాన్ని నవంబర్ 22 వ తేదీ సాయంత్రం పాఠశాల ఆడిటోరియంలో నిర్వహిస్తున్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా డి సి పి కె.జి.వి. సరిత పాల్గొంటున్నారని, వారిని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వి.శ్రీప్రియ ప్రత్యేకంగా ఆహ్వానించామని, తప్పకుండా పాల్గొంటానని డి సి పి సరిత



హామీ ఇచ్చారని ఆమె తెలిపారు.కావున విద్యార్థినీ విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, పాఠశాల సిబ్బంది, అతిరథ మహారధులు ఈ కార్యక్రమంలో తప్పనిసరిగా పాల్గొని జయప్రదం చేయాలని ప్రిన్సిపల్ శ్రీప్రియ కోరారు.

# ఆర్టీసీ బస్సు ను ఢీకొన్న బైక్, ఒకరు మృతి

**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, కారంపూడి, నవంబర్ 11**

పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం కారంపూడి నుంచి పిడుగురాళ్ల వైపు వెళ్తున్న పిడుగురాళ్ల డిపో కి చెందిన ఆర్టీసీ బస్సుని కారంపూడి వైపు బైక్ పై వెళ్తున్న వ్యక్తి బలంగా ఢీకొట్టడంతో ఘటనా స్థలంలోనే బైక్ పై ఉన్న వ్యక్తి మృతి చెందిన సంఘటన కారంపూడి - జూలకల్లు గ్రామాల మధ్య లో జరిగింది. ప్రమాదం తాలూకా వివరాలు మరియు మృతుడు తాలూకా వివరాలు తెలియాల్సి ఉంది ? బైక్ పై వెళ్తున్న వ్యక్తి ఎదురుంగా వస్తున్న ఆర్టీసీ బస్సుని బలంగా ఢీకొట్టడంతో తలకి బలమైన గాయం అవ్వడంతో తీవ్ర రక్తస్రావమై ఘటనా స్థలంలో మృతి చెందినట్లు తెలుస్తోంది.



# గుడీ కన్న బడి పదిలం అన్నారు ఆనాటి పెద్దలు.

-దేశ నాయకులను స్మరించుకోవడం మన బాధ్యత.
-వితరణ దాత యెగానందకు ఉపాధ్యాయులు ఘన సన్మానం....
-అలనాటి దేశ త్యాగ ధ్వనులు సేవలు ఎన్నటికీ మరువలేనివి ప్రశంసలు.
-దేశ నాయకుల త్యాగం గుర్తు ఎరిగి, వారి అడుగు జాడలులో నడవాలి.
-అపిలేపల్లి గ్రామస్తుల ఐక్యతతో కళామందిరం నిర్మితం చేయాలని గొప్ప ఆలోచన.



**కుందుర్పి, నవంబర్,11, జన సముద్రం న్యూస్**
మండల పరిధిలోని అపిలేపల్లి. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు జాతీయ నాయకుల చిత్ర పటాలను వితరణ చేసిన విషయం పాఠకులకు తెలిసిందే. యోగానంద. ఈక్రమంలోనే వితరణ దాత అపిలేపల్లి వాసి,యెగనందాకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు, బి సి, తిమ్మప్ప, ఉపాధ్యాయులు లక్ష్మన్న, పరమేశ్వర్లు, జయశ్రీ, శివప్రసాద్, అనసూయమ్మ, సుగుణ, రేణుకమ్మ, స్వరూపరాని వారు ఆధ్వర్యంలో ఆయనకు పూలమాలవేసి దుశాలువ కప్పి మంగళవారం ఘనంగా సన్మానించారు. గుడి కన్న బడి పదిలం అన్నారు పెద్దలు. పెద్దలు అటువంటి బడిని మనమే ఆదరించి బాగుచేసుకొంటే భావి తరాలకు ఉపయోగమని గట్టి గా సంకల్పించారు, దేశ నాయకులను స్మరించుకోవడం మన బాధ్యత అని యోగానంద తెలిపారు. అదేవిధంగా పాఠశాలకు గ్రామస్తులు అందరూ కలసి కళామందిర్ ను నిర్మించాలని ఆలోచిస్తున్నట్లు తెలిపారు. యోగానందం వారి వితరణకు ఉపాధ్యాయులు ధన్యవాదములు తెలియజేశారు. విద్యార్థులు దేశ నాయకుల త్యాగం గుర్తించుకోవాలని, వారి అడుగు జాడలలో నడవాలని ఆయన పిలుపునిచ్చారు. మన గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులు కు, ఉపాధ్యాయులుకు విద్యతోపాటు క్రీడల్లోను సత్తా చాటాలని ప్రధానోపాధ్యాయులు తిమ్మప్ప తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## అనుచరులని కష్టకాలంలో ఆదుకొని సంతోష పరచడమే నిజమైన నాయకుని లక్షణం : బత్తుల బాబూరావు

**జనసముద్రంన్యూస్, మాచర్ల టౌన్, నవంబర్ 11**
పల్నాడు జిల్లా మాచర్ల పట్టణానికి చెందిన జన సైనికుడు కొమెర రమణయ్య భార్యకు మాచర్ల పట్టణం లో ఒక ప్రైవేట్ హాస్పిటల్ లో పెద్దాపరేషన్ జరిగింది. మాచర్ల పట్టణానికి చెందిన జనసేన నేత, వకీల్ సాబ్ బత్తుల బాబూరావు హాస్పటల్లో ఆ కుటుంబాన్ని పరామర్శిస్తూ వ్యక్తిగతంగా పండ్లు, 10,000రూ.లు హాస్పటల్ ఖర్చుల నిమిత్తం ఆర్థిక సాయం అందించి తోటి జన సైనికునికి అండగా ఉన్నానని ఆర్థిక భరోసా కల్పించారు. ఈ సందర్భంగా బాబూరావు మాట్లాడుతూ.. "నిజమైన నాయకత్వం అనేది విజయాల



పతాకాన్ని ఎగరేసేటప్పుడు మాత్రమే కాదు. అది తమ అనుచరులు అతిపెద్ద కష్టాల్లో, నిరాశలో ఉన్నప్పుడు కూడా వారిని సంతోషంగా, ధైర్యంగా ముందుకు నడిపించే ఒక మహోన్నతమైన బాధ్యత. నాయకుడు తన వెనుక నడిచి వారి భయాన్ని తొలగిస్తాడు, వారి కష్టాన్ని తనదిగా పంచుకుంటాడు మరియు ఆ చీకటి రోజులలో కూడా తమ లక్ష్యం పట్ల వారి నమ్మకాన్ని చెక్కుచెదరకుండా కాపాడతాడు. కేవలం సుఖంగా ఉన్నప్పుడు సంతోషాన్ని పంచడం కాదు, కష్టంలో కూడా వెన్నుతట్టి, భవిష్యత్తు పై భరోసా కల్పించడమే అసలైన, శాశ్వతమైన నాయకత్వ లక్షణం. "కష్ట సమయాలలో కూడా తన అనుచరులకు ధైర్యం, ఆశ కల్పించి వారిని సంతోషంగా ఉంచేవాడే నిజమైన నాయకుడు" అని ప్రముఖ న్యాయవాది బత్తుల బాబూరావు అన్నారు. ఈ కార్యక్రమంలో బత్తుల శివ, కొమర శ్రీను, డేవిడ్, చెన్నకేశవులు, రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ అయ్యప్పస్వామి ఆలయంలో అన్నదాన కార్యక్రమంలో 27వ రోజు ఎం.జి.ఆర్.చేతులు మీదుగా స్వాములుకి అన్నదానం

**జనసముద్రంన్యూస్: బిక్కవోలునవంబర్:11**
తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజికవర్గం బిక్కవోలు మండలం బలభద్రపురం గ్రామంలో శ్రీ అయ్యప్పస్వామి వారి ఆలయం లో గత 15 సంవత్సరాలుగా మాల ధరించిన స్వాములుకి ఉదయం వడి మధ్యాహ్నం భిక్ష సాయంత్రం వడి దాతలు సహకారం తో ఏర్పాటు చేయడం జరుగుతుంది.ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా కమిటీ వారు ఏర్పాటు చేశారు. 27వరోజు అన్నదానకార్యక్రమంలో భాగంగా మల్లిడి గంగారెడ్డి భార్య కీర్తిశేషులు సీతయమ్మ వారికుమారుడు శ్రీనివాసరెడ్డి





శ్రీమతి ప్రభావతి దంపతులు వారి మనవడు సాయి గంగారెడ్డి శ్రీమతి జయసురేఖ మరియు వారి కుటుంబసభ్యులుతో స్వాములు కి అన్నదానం జరిపించారు.ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ సబ్బేళ్ళ రామారెడ్డి(గురుస్వామి)మాట్లాడుతూ ఈ రోజు అన్నదానంలో సుమారుగా 130 మంది స్వాములు పాల్గొన్నారు అని ఈ సందర్భంగా అన్నదాతలుకి ధన్యవాదాలు తెలియజేసారు. అలాగే ఆలయం పునర్నిర్మాణంలో ఉన్నది అని భక్తులు తమ వంతు సహాయసహకారాలు అందజేసి ఆలయ అభివృద్ధికి సహకరించాలి అని ఆయన కోరారు....

## కలెక్టర్ కృతిక శుక్లా కి వినతిపత్రం అందజేసిన కుక్కమూడి ప్రసాద్

**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, నర్సరావుపేట, నవంబర్ 11**
నూతనంగా ఎంపికైన పల్నాడు జిల్లా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్స్ కు పల్నాడు జిల్లా కలెక్టర్ అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేయించాలని కోరుతూ ది.10-11-2025సోమవారం నరసరావుపేట లోని పల్నాడు జిల్లా కలెక్టర్ కార్యాలయం నందు జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో పల్నాడు జిల్లా కలెక్టర్ కృత్తికా శుక్లా కు నూతనంగా ఎంపికైన
పల్నాడు జిల్లాఎస్సీ,ఎస్టీ విజిలెన్స్ అండ్





మానిటరింగ్ కమిటీ మెంబర్స్ వినతి పత్రం అందజేశారు. ఈ విషయం పై కలెక్టర్ సానుకూలంగా స్పందించి త్వరలో సమావేశం ఏర్పాటు చేయిస్తానని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో పల్నాడు జిల్లా ఎస్సీ,ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్స్ కుక్కమూడి ప్రసాదరావు, చింతిరాల మీరయ్య, చింతపల్లి లాజర్ బాబు, మంద విశాలాక్షి రవి, గోదా జాన్ పాల్, వి కోట నాయక్,కె.పాండు నాయక్,
కె.మధుమోహన్ బాబు, దేగల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ఉగ్ర మూకల దుశ్చర్యలను సహించం ..!

**జనసముద్రం న్యూస్ పల్నాడు జిల్లా ప్రతినిధి నవంబర్ 11.**
దేశ రాజధాని ఢిల్లీ ఎర్రకోట సమీపంలో ఉగ్ర మూకలు జరిపిన భారీ బాంబ్ పేలుళ్లను మాచర్ల శాసన సభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి మంగళవారం ఖండించారు. ఈ నరమేధానికి పాల్పడి ఏ ఒక్కడిని భారత ప్రభుత్వం క్షమించదని, దీని వెనుక ఎవరున్నా



అంతకు అంత ప్రతీకారం తీర్చుకునే వరకు ప్రదాని మోదీ నిద్రపోరని ఆయన స్పష్టం చేశారు. ఉగ్రవాదాన్ని అరికట్టడానికి ప్రదాని మోదీ ఏ నిర్ణయం తీసుకున్నా.. యావత్తు దేశం వెంట నడుస్తోందన్నారు. ఈ పేలుళ్ల ఘాతుకంలో అసువులుబాసిన అమాయక ప్రజలకు ఈ సందర్భంగా ఆయన నివాళు లర్పించి, ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

## శ్రీ అభయాంజనేయస్వామి అన్నదాన ట్రస్టుకు 3,50,000 లక్షలు విరాళం అందించిన రాంప్రసాద్, తేజశ్రీ దంపతులు



**హనుమాన్ జంక్షన్:నవంబర్11 జనసముద్రం ప్రతినిధి సురేష్**
హనుమాన్ జంక్షన్ నాలుగు రోడ్ల కూడలిలో ఉన్న దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో నడుస్తున్న ప్రసిద్ధ శ్రీ అభయాంజనేయ స్వామి వారికి నూజివీడు వాస్తవ్యులు పి వి ఎన్ ఎస్ రాంప్రసాద్, తేజశ్రీ దంపతులు చిరంజీవి నిఖిర అదోక్షజతో కలిసి ప్రతి మంగళవారం జరిగే నిత్య అన్నదాన ట్రస్ట్ కోసం రూ. 3,50,000/- (మూడు లక్షల యాభై వేల రూపాయలు) విరాళంగా అందించారు.కార్యక్రమంలో పాల్గొన్నవారు: ఈ వో పీతాని తారకేశ్వరావు, పాలకమండలి అధ్యక్షులు వేమూరి శ్రీనివాసరావు.దాతలకు సన్మానం: అన్నదాన ట్రస్టుకు విరాళం అందించిన దాతలకు స్వామి వారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, శేషవస్త్రం కప్పి, ప్రత్యేకంగా తయారు చేసిన ప్రసాదాలు అందజేశారు.నేటి అన్నదాన సహకారం: కాగా, ఈ రోజు హనుమాన్ ఆలయం వద్ద జరిగిన అన్నదాన కార్యక్రమానికి విజయవాడకు చెందిన పట్నాల రమణ, వారి కుమారుడు ప్రసన్న కుమార్, వినీత దంపతులు సహకారం అందించారు. ప్రసాద వితరణ: మొత్తం 350 మంది భక్తులకు అన్న ప్రసాద వితరణ చేశారు.

## అన్నసమారాధన కార్యక్రమానికి కంబాల 200 కీలోల బియ్యం విరాళం

**గోకవరం. జన సముద్రం న్యూస్ నవంబర్ 11:**
గోకవరం మండలం ఇటికాయలపల్లి గ్రామం ఆంజనేయ స్వామి ఆలయం సమీపంలోని ఉసిరి చెట్టు వద్ద నిర్వహించిన అన్నసమారాధన కార్యక్రమానికి విశ్వహిందూ ధర్మపరిరక్షణ రామసేన అధ్యక్షులు, భారతీయ జనతా పార్టీ నాయకులు కంబాల శ్రీనివాసరావు 200 కిలోల బియ్యాన్ని విరాళంగా అందజేశారు. కంబాల శ్రీనివాసరావు అందుబాటులో లేనప్పటికీ ఆయన ఆదేశాల మేరకు రామసేన సభ్యులు, బీజేపీ నాయకులు గ్రామంలో నిర్వహించిన అన్నసమారాధన కార్యక్రమంలో పాల్గొన్నారు. తొలిత ఆంజనేయస్వామి ఆలయంలో స్వామివారి దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అన్నసమారాధన కార్యక్రమంలో పాల్గొని, తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. చుట్టుపక్కల గ్రామాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు ఈ అన్నసమారాధన కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో రామసేన సభ్యులు బీజేపీ నాయకులు వరసాల ప్రసాద్, బత్తుల నానాజీ, నాగ రమేష్, వీరాంజలి, దేశాల నరేష్, దోసపాటి సుబ్బారావు, నెల్లి శ్రీను, తటికొండ సురేష్, ధార శ్రీను, కమిటీ సభ్యులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.





## మార్కెట్ చైర్మన్ ఎస్ ఎం డి షఫీ నాయక్ కి ధన్యవాదాలు వ్యాపారులు, రైతులు





**లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ నవంబర్ 11**
లక్కీరెడ్డిపల్లి రామాపురం మార్గమధ్యంలో ఉన్నటువంటి లక్కిరెడ్డిపల్లె మార్కెట్ యార్డు కు చైర్మన్ గా ఎన్నికైనప్పటినుంచి శక్తి వంచన లేకుండా అభివృద్ధి పథంలో నడిపిస్తున్న మార్కెట్ యార్డ్ చైర్మన్ ఎస్ఎండి షఫీ నాయక్ జీవాల రైతులు, వ్యాపారులు ధన్యవాదాలు తెలియజేశారు రైతులు మాట్లాడుతూ ప్రతి మంగళవారం రైతులకు అల్పాహారం తన సొంత నిధులతో అందించడం మాకు ఆనందదాయకంగా రైతులు తెలియజేశారు దూర ప్రాంతాల నుంచి వచ్చిన వ్యాపారులకు రైతులకు ఎటువంటి గేటు లేకుండా జీవాల సంత జరుపుతున్నాడు వ్యాపారులు తెలిపారు మండలంలోదూర ప్రాంతాల నుంచి వచ్చిన వ్యాపారులకు రైతులకు ఎటువంటి గేటు లేకుండా జీవాల సంత నడిపించడం చాలా సంతోషదాయకమని రైతులు తెలిపారు చైర్మన్ షఫినాయక్ మాట్లాడుతూ మార్కెట్ యార్డ్ అభివృద్ధి కోసం కృషి చేస్తానని రైతులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా వారికి అన్ని సౌకర్యాలు కల్పిస్తామని పేర్కొన్నాడు చుట్టూ ప్రక్కల గ్రామ, మండల ప్రజలు ప్రతి మంగళవారం జరిగే లక్కిరెడ్డిపల్లె జీవాల సంతను వినియోగించుకోవాలని కోరాడు తొందర్లోనే కూరగాయల మార్కెట్ ప్రారంభిస్తామని తెలిపాడు
ఈ కార్యక్రమంలో మల్లి నాయుడు,వీరభద్ర నాయుడు, రిస్వాన్, జొన్నల శ్రీనివాసులు,రమణ,పవన్ మార్కెట్ యార్డ్ సిబ్బంది, రైతులు, వ్యాపారులు తదితరులు పాల్గొన్నారు

# ఆచార్య సేవగా భగవత్, భాగవత సేవ

## శ్రీ పశుపతినాథ్ దేవస్థానం అర్చకులు శ్రీ సదానిరంజన్‌కు సన్మానం

జనసముద్రం న్యూస్, 11 నవంబర్ ఎల్కతుర్తి మండలం

ఎల్కతుర్తి మండలం వల్భాపూర్ గ్రామంలో శ్రీ పశుపతినాథ్ దేవస్థానం లో మంగళవారం
శ్రీ భగవద్రామానుజాచార్యుల ఉపదేశాల స్ఫూర్తితో "మాధవసేవగా %-% సర్వప్రాణి సేవ" లక్ష్యాన్ని ఆచరణలో పెట్టడం లక్ష్యంగా వికాస తరంగిణి సేవా సంస్థ ఆధ్వర్యంలో ఆచార్య సేవగా భగవత్, భాగవత సేవ" కార్యక్రమం నిర్వహించబడింది. ఈ సందర్భంలో శ్రీ పశుపతినాథ్ దేవస్థానం అర్చకులు శ్రీ సిద్ధాంతి సదానిరంజన్ గారికి ఘనమైన సన్మాన కార్యక్రమం



నిర్వహించారు. సమానత్వంతో కూడిన ధార్మిక జీవనాన్ని ప్రజల్లో విస్తరింపచేసిన దయాసముద్రుడు శ్రీ రామానుజాచార్యుల బోధనలను స్ఫూర్తిగా తీసుకొని, శ్రీశ్రీశ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చిన్నజీయర్ స్వామి ఆధ్వర్యంలో 108 దివ్యదేశాలతో కూడిన సమతామూర్తి శ్రీ రామానుజాచార్యుల దివ్య విగ్రహాన్ని స్థాపించడం విశేషమైంది. ఈ మహాకార్యాన్ని స్మరించుకుంటూ, 2025 అక్టోబర్ 22 నుండి 25 వరకు శ్రీరామనగర్‌లో నిర్వహించే 69వ తిరునక్షత్ర మహోత్సవాల సందర్భంగా ఈ సేవా కార్యక్రమాన్ని వికాసతరంగిణి సంకల్పించింది. ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం, శాస్త్రోక్త పద్ధతిలో ఆరాధన జరగని చిన్న చిన్న దేవాలయాల్లో భక్తులకు భగవత్సేవ, భాగవతసేవను సక్రమంగా అందించడం. ఆగమ శాస్త్రాలు నిర్వహణ లోనూ, ఆరాధన లోనూ అర్చకులపాత్ర ఎంతో ప్రధానమైనదన్న భావనతో ఈ కార్యక్రమాన్ని రూపుదిద్దారు. పెద్ద పెద్ద దేవాలయాలు లేని గ్రామీణ ప్రాంతాల్లో శాస్త్రీయ, శాస్త్రోక్త ఆరాధనను ప్రజలకు చేరవేయాలన్నది ఈ సేవా కార్యం యొక్క ప్రధాన లక్ష్యం.
ఈ కార్యక్రమంలో అర్చకులు శ్రీ సిద్ధాంతి సదానిరంజన్‌తో పాటు శివాలయ కమిటీ చైర్మన్ గంజి భావనఋషి, కడెం రమేష్, సుందర్ రావు, రాజేందర్, రోజా, అరుణ, శోభా, కవితా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# తాప్రా ఆధ్వర్యంలో రిలే దీక్ష

## అడ్మినిస్ట్రేటివ్ అధికారికి వినతి పత్రం అందజేత

యాదాద్రి భువనగిరి జిల్లా (నవంబర్.11)

జనసముద్రం న్యూస్ భువనగిరి:-తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు యాదాద్రి భువనగిరి జిల్లా సంఘ జిల్లా అధ్యక్షులు కడారు రమేష్ బాబు,ప్రధాన కార్యదర్శి బొమ్మ కంటి బాలరాజు ఆధ్వర్యంలో తమ డిమాండ్లు నెరవేర్చాలని కలెక్టరేట్ కార్యాలయంలో ముందు ఒకరోజు రిలే దీక్ష చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ మార్చి 2024 అనంతరం ఉద్యోగ విరమణ పొందిన విశ్రాంత ఉద్యోగుల బిల్లుల బకాయిలు వెంటనే చెల్లించాలని,ఈ హెచ్ ఎస్ కార్డులు అన్ని కార్పోరేట్ హాస్పిటల్స్ లో చెల్లుబాటు






కావాలని,వైద్య బిల్లులు వెంటనే మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 3.30 గంటల వరకు "రిలే నిరాహార దీక్ష "చేసి అనంతరం,యాదాద్రి కలెక్టరేట్లో,సి.జగన్మోహన్ ప్రసాద్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ కి మెమొరండం అందజేశారు. ఈ నిరాహార దీక్షకు ఉద్యోగస్తుల రాష్ట్ర జేఏసీ వైస్ ప్రెసిడెంట్ మందడి ఉపేందర్ రెడ్డి,టీఎస్ యుటిఎఫ్ అధ్యక్షులు ముక్కెర్ల యాదయ్య,డి.టి.ఎఫ్ అధ్యక్షులు ఎం.సత్తయ్య,పలు సంఘాల నాయకులు మద్దతు తెలిపి ఉపన్యసించారు. ఈ రిలే నిరాహార దీక్షలో సంఘ రాష్ట్ర కమిటి సభ్యులు జిట్టా భాస్కర్ రెడ్డి,జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం.బాలేశ్వర్,యస్.సుధాకర్ రెడ్డి,శ్రవణ్ కుమార్,వై.బుగ్గయ్య,జిట్టా యాదిరెడ్డి,బి.అంబేద్కర్,జి.జయమ్మ,యస్.రాజారాం,జి.జగన్మోహన్,జి.లక్ష్మీనారాయణ,ముత్తయ్య,జిట్టా మాదిరెడ్డి,బుర్రా ఆంజనేయులు,పి ఎలియాస్,ఆర్ మల్లయ్య తదితరుల పాల్గొన్నారు.

# మాధవసేవగా - సర్వప్రాణి సేవ

## శ్రీ ఆత్మలింగేశ్వర దేవస్థానం అర్చకులు రేణుకాస్వామికి సన్మానం

జనసముద్రం న్యూస్, 11 నవంబర్ ఎల్కతుర్తి మండలం

ఎల్కతుర్తి మండలం సూరారం(గుడిబండపల్లి) గ్రామంలో శ్రీ ఆత్మలింగేశ్వర దేవస్థానం లో మంగళవారం
శ్రీ భగవద్రామానుజాచార్యుల ఉపదేశాల స్ఫూర్తితో "మాధవసేవగా %-% సర్వప్రాణి సేవ" లక్ష్యాన్ని ఆచరణలో పెట్టడం లక్ష్యంగా వికాస తరంగిణి సేవా సంస్థ ఆధ్వర్యంలో ఆచార్య సేవగా భగవత్, భాగవత సేవ" కార్యక్రమం నిర్వహించబడింది. ఈ సందర్భంలో శ్రీ ఆత్మలింగేశ్వర దేవస్థానం అర్చకులు శ్రీ సిద్ధాంతి రేణుకాస్వామికి సన్మాన



కార్యక్రమం నిర్వ హించారు. సమానత్వంతో కూడిన ధార్మిక జీవనాన్ని ప్రజల్లో విస్తరింపచేసిన దయాసముద్రుడు శ్రీ రామానుజాచార్యుల బోధనలను స్ఫూర్తిగా తీసుకొని, శ్రీశ్రీశ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చిన్నజీయర్ స్వామి ఆధ్వర్యంలో 108 దివ్యదేశాలతో కూడిన సమతామూర్తి శ్రీ రామానుజాచార్యుల దివ్య విగ్రహాన్ని స్థాపించడం విశేషమైంది. ఈ మహాకార్యాన్ని స్మరించుకుంటూ, 2025 అక్టోబర్ 22 నుండి 25 వరకు శ్రీరామనగర్‌లో నిర్వహించే 69వ తిరునక్షత్ర మహోత్సవాల సందర్భంగా ఈ సేవా కార్యక్రమాన్ని వికాసతరంగిణి సంకల్పించింది. ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం, శాస్త్రోక్త పద్ధతిలో ఆరాధన జరగని చిన్న చిన్న దేవాలయాల్లో భక్తులకు భగవత్సేవ, భాగవతసేవను సక్రమంగా అందించడం. ఆగమ శాస్త్రాలు నిర్వహణ లోనూ, ఆరాధన లోనూ అర్చకులపాత్ర ఎంతో ప్రధానమైనదన్న భావనతో ఈ కార్యక్రమాన్ని రూపుదిద్దారు. పెద్ద పెద్ద దేవాలయాలు లేని గ్రామీణ ప్రాంతాల్లో శాస్త్రీయ, శాస్త్రోక్త ఆరాధనను ప్రజలకు చేరవేయాలన్నది ఈ సేవా కార్యం యొక్క ప్రధాన లక్ష్యం.
ఈ కార్యక్రమంలో అర్చకులు శ్రీ సిద్ధాంతి రేణుకాస్వామి, శివాలయ కమిటీ సభ్యులు,టి ఆర్ ఆర్ ఎస్ జిల్లా అధ్యక్షుడు హింగే భాస్కర్,సుందర్ రావు, రాజేందర్, సుధాకర్ రోజా,అరుణ, శోభా, కవితా రెడ్డి, పద్మ భక్తులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## నేషనల్ లెవెల్ ఓపెన్ కరాటే ఛాంపియన్షిప్ పోటీలలో హుజురాబాద్ విద్యార్థుల ప్రతిభ

జనసముద్రం న్యూస్, హుజురాబాద్ నవంబర్ 11

గ్లోబల్ శోటోకాన్ కరాటే డో ఇండియా కరీంనగర్ జిల్లా అసోసియేషన్ అధ్యక్షుడు ఎస్కే జలీల్ ఆధ్వర్యంలో కరాటే శిక్షణ పొందుతున్న హుజురాబాద్ పట్టణం కరాటే విద్యార్థులు కాజీపేట లోని ఎజిఆర్ గార్డెన్స్ లో శోటోకాన్ కరాటే డు అకాడమీ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన నేషనల్ లెవెల్ ఓపెన్ కరాటే ఛాంపియన్షిప్ పోటీలలో పాల్గొని వివిధ కేటగిరీలలో 6 గోల్డ్ మెడల్స్ మరియు ఒక సిల్వర్ మెడల్ సాధించిన విద్యార్థులను హుజురాబాద్ పట్టణంలో నీ స్థానిక న్యూ కాకతీయ ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన సన్మాన కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్ ఘనంగా సన్మానించి సర్టిఫికెట్స్ అందచేశారు. ఈ



సందర్భంగా తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్ అసోసియేషన్ కరీంనగర్ జిల్లా శాఖ అధ్యక్షుడు చందుపట్ల జనార్ధన్ డిటిఎఫ్ రాష్ట్ర నాయకులు పల్కల ఈశ్వర్ రెడ్డి హాజరై కరాటే మాస్టర్ జలీల్ కృషిని కొనియాడుతూ జాతీయస్థాయి కరాటే పోటీలలో గోల్డ్ సిల్వర్ మెడల్స్ సాధించిన విద్యార్థులను అభినందించి తమ హర్షాన్ని వ్యక్తం చేశారు. కరాటే పిల్లల్లో శారీరక దృఢత్వంతో పాటు మానసిక పరిపక్వతను పెంపొందించి వారిలో సామాజిక స్పృహతో పాటు జాతీయ సమైక్యత భావాన్ని పెంపొందించడమే కాకుండా క్రమశిక్షణతో కూడిన భావి భారత పౌరులుగా తీర్చిదిద్దుతుందన్నారు. ముఖ్యంగా ఆడపిల్లలలో ఆత్మస్థైర్యాన్ని పెంపొందించడంతోపాటు వారు ధైర్యంగా ముందడుగు వేయగలుగుతారని అభిప్రాయపడ్డారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కొండ గణేష్, న్యూ కాకతీయ మోడల్ స్కూల్ డైరెక్టర్ గోపాల్ ,మహాత్మ జ్యోతిరావు పూలే మాజీ చైర్మన్ ఉప్పు శ్రీనివాస్ పటేల్, అంబేద్కర్ జయంతి ఉత్సవ కమిటీ మాజీ అధ్యక్షులు ఎండి ఖలీద్ హుస్సేన్, గోస్కుల మధు, గోస్కుల నాగమణి, మైనార్టీ నాయకులు ఎండి తౌసి క్ , తదితరులు పాల్గొన్నారు

## నవంబర్ 17న చలో ఢిల్లీ నిరసన కార్యక్రమం విజయవంతం చేద్దాం

జనసముద్రం రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి (నవంబర్ 11 )

వేములవాడ
రుద్రంగి మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ దయ్యాల నారాయణ ఆధ్వర్యంలో చలో ఢిల్లీ కార్యక్రమానికి భారీ ఎత్తులో దళిత మేధావులు



యువకులు ఢిల్లీలో జరిగే శ్రీ పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో దగ్గర దళితుల ఆత్మగౌరవ నిరసన కార్యక్రమానికి విజయవంతం చేయాలని కోరారు సుప్రీంకోర్టు జస్టిస్ సిజెఐపై దాడిని సుమోటుగా తీసుకోవాలని దేశంలో దళితులపై జరుగుతున్న దాడులను కట్టడి చేయాలని ఈ నిరసన కార్యక్రమం కలదని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో దయ్యాల నరేష్ కాదాసు అరుణ్ తర్రె గణేష్ అక్కని పెల్లి నరసయ్య దయ్యాల జాన్ సింగారపు గంగారం దయ్యాల కార్తీక్ అక్కెనపల్లి రాహుల్ చింటూ అక్కెనపల్లి నందు నందివర్ధన్ తదితరులు పాల్గొన్నారు

# టిప్పర్ డ్రైవర్లకు రోడ్డు భద్రతపై అవగాహన

## పాల్గొన్న సీఐ పులి రమేష్, ఎస్సై ఏ ప్రవీణ్ కుమార్

జనసముద్రం న్యూస్ 11 నవంబర్ ఎల్కతుర్తి మండలం

ఎల్కతుర్తి మండలం కేంద్రంలోని డిబిఎల్ రోడ్ వర్క్స్ కంపెనీ పి ఆర్వో ఆధ్వర్యంలో మంగళవారం ఎల్కతుర్తి సర్కిల్ ఇన్స్పెక్టర్ పులి రమేష్, ఎస్సై అక్కెనపెల్లి ప్రవీణ్ కుమార్, పోలీస్ సిబ్బంది కలిసి డ్రైవర్లకు రోడ్డు భద్రతా సూచనలు అందించారు. డ్రైవర్లు తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్స్ తో పాటు వాహన పత్రాలను కలిగి ఉండాలని, నిర్ణీత



యూనిఫారం ధరించాలని, మద్యం సేవించి వాహనం నడపరాదని అధికారులు హెచ్చరించారు. అదేవిధంగా, ఓవర్ స్పీడ్, ఓవర్‌లోడ్ చేయరాదని, వాహనాల సురక్షిత ప్రయాణం అన్నింటికంటే ముఖ్యమని వివరించారు. ఏదైనా అప్రమత్త పరిస్థితి తలెత్తినప్పుడు వెంటనే పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలని, రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు ప్రతి డ్రైవర్ కూడా భద్రతా నియమాలను కచ్చితంగా పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, డిబిఎల్ సంస్థ ఉద్యోగులు, టిప్పర్ డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.

# లెక్కింపు అనంతరం విజయ దరహాసంలో రామా వజ్జల పానల్.

జనసముద్ర న్యూస్ నవంబర్ 11 బ్యూరో చీఫ్ టెంపుల్ టౌన్ భద్రాచలం.

ఈరోజు అత్యంత ప్రతిష్టాత్మకంగా జరిగిన భద్రాద్రి బ్రాహ్మణ పురోహిత సంఘం ఎన్నికలలో రామావజల ప్యానల్ విజయపతాక ఎగురవేసింది.
మంగళవారం భద్రాచలం స్నానఘట్టాల వద్ద వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి ఆలయం సమీపంలోజరిగిన బ్రాహ్మణ పురోహిత సంఘం ఎన్నిక లు సీక్రెట్ బ్యాలెట్ పద్ధతి ద్వారా ఎన్నికలు జరిగాయి. అధ్యక్షులుగా పోటీ చేసిన రామా వజ్జల. రవికుమార్ శర్మ24 ఓట్ల మెజార్టీతో విజయం సాధించగా ప్రధాన కార్యదర్శిగా ఆర్. పవన్ కుమార్ శర్మ తన ప్రత్యర్థి ఇంగువ రామకృష్ణ శాస్త్రి పై36ఓట్ల మెజార్టీ సాధించారు. కోశాధికారిగా ప్రతాపురం నరసింహాచార్యులు, ఏకగ్రీవంగా ఎన్నిక కాగా ఉపాధ్యక్షులుగా సిరిపురపు. అశోక్ కుమార్ శర్మ, మోటుపల్లి. వేణుగోపాలచార్యులు, భాస్కరుని సత్యప్రసాద్ శర్మ సహాయ కార్యదర్శిగా ఆర్.వి శ్రీనివాస్, జాయింట్ సెక్రెటరీగా కోవూరు కేదార్నాథ్, ప్రచార కార్యదర్శిగా కంజర్ల. జగన్ ఎన్నికగా, కాకరాల. శ్రీనివాస్ శర్మ, ఎస్ ,రాజేశ్వర శర్మ, ప్రతాపురం నరసింహాచార్యులు ఎన్నికల కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. ఈ ఎన్నికలలో కూడా4 ఖాళీ బ్యాలెట్ పేపర్లు ఫోల్ కావడం విశేషం.





# కాట్రపల్లి గ్రామానికి మాథ్స్ టీచర్ ను కేటాయించాలని ఎంఈఓ కి వినతి పత్రం

జనసముద్రం న్యూస్ హుజూరాబాద్ నవంబర్11

కాట్రపల్లి గ్రామంలో గత కొన్ని నెలలుగా మ్యాథ్స్ టీచర్ మేటర్నిటీ లీవ్ లో ఉండగా విద్యార్థులకు మ్యాథ్స్ బోధించడానికి టీచర్స్ లేక ఆరవ తరగతి మరియు ఏడవ తరగతి విద్యార్థులు చాలా ఇబ్బందులకు గురవుతున్నారు. మరో రెండు మూడు నెలల్లో వార్షిక పరీక్షలు ఉన్నందున సిలబస్ పూర్తికాక విద్యార్థులు చాలా ఇబ్బంది పడుతున్నారు. వారి భవిష్యత్తు అగమ్య గోచరంగా ఉంది. స్టాఫ్ తక్కువగా ఉండటం వల్ల ఇప్పటికే ఉన్న ఉపాధ్యాయులు విద్యార్థులకు బోధించడానికి అవస్థలు పడుతున్నటువంటి పరిస్థితి ఉంది కావున వెంటనే మ్యాథ్స్ టీచర్ ని కాట్రపల్లిలోని యుపిఎస్ పాఠశాలకు కేటాయించాలని మండల విద్యాశాఖ అధికారి కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది




# నా మాంగళ్యబలాన్ని కాపాడండి మానవతవాదులారా ఆదుకోండి

## సిరిసిల్ల సర్కార్ దవఖానాకు వెళ్దామన్న డబ్బులు లేవు వట్టిమల్ల లక్ష్మణ్ సుగుణ దంపతుల ఆవేదన.

జనసముద్రం రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి (నవంబర్ 11)

తన భర్త అనారోగ్యం కు గురై మంచం పట్టాడని ఇతడిని సిరిసిల్ల సర్కార్ దవఖానా కు తీసుకెళ్తామన్న చేతిలో చిల్లిగవ్వలేదని దాతలు మానవతవాదులు ఎవరైనా ఉంటే ఆర్థిక సాయం చేసి నా మంగళ్య బలాన్ని కాపాడి ఆదుకోవాలని వట్టి మల్ల లక్ష్మణ్ సుగుణ వేడుకుంటున్నారు. వివరాల్లోకి వెళ్తే ఎల్లారెడ్డిపేట గ్రామానికి చెందిన వట్టిమల్ల లక్ష్మణ్ సుగుణ దంపతులు. లక్ష్మణ్ పాత ఇండ్లు రిపేర్ పనిచేస్తుండగా, సుగుణ వ్యవసాయ కూలీ ఇతర పనులు చేస్తూ కుటుంబాన్ని పోషించేది. వీరికి రజిత, స్వప్న, రేవతి అనే ముగ్గరు ఆడ కూతురులుండగా కూలి పనులు చేస్తూ ముగ్గరి వివాహం చేశారు. ఉన్న ఇల్లు ముగ్గరు కూతుర్ల వివాహం చేయగా అప్పులు కావడంతో ఇల్లును సైతం అమ్మివేశారు. సుగుణకు గత 8 నెలల క్రితం కరీంనగర్ లోని అపోలో రీచ్ ఆసుపత్రిలో హార్ట్ ఎటాక్ ఆపరేషన్ అయింది. కాగా లక్ష్మణ్(63) గత నెల 23న తన కుడి కాలుకు నొప్పి రాగా సిరిసిల్ల సర్కార్ దవఖానకు వెళ్లగా పరీక్షించిన వైద్యులు లక్ష్మణ్ కాలీ వేలును తీసివేశారు



# బస్వాపూర్ ప్రాజెక్టు నిర్మాణం పూర్తి కొరకు వెంటనే రూ.500 కోట్ల నిధులు విడుదల

## నిర్వాసితులకు నష్టపరిహారం పూర్తిస్థాయిలో చెల్లించాలి బస్వాపూర్ ప్రాజెక్టు పనులను పూర్తి చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం చిన్న చూపుతో ఉంది -సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు ఎస్.వీరయ్య

యాదాద్రి భువనగిరి జిల్లా (నవంబర్.11)

జనసముద్రం న్యూస్ భువనగిరి:-నాటి కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రాజెక్టు ప్రతిపాదన పెట్టి బిఆర్ఎస్ ప్రభుత్వంలో పనులు ప్రారంభించి మళ్లీ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన నేటికీ ప్రాజెక్టును పూర్తి చేయకపోవడం పాలకుల అలసత్వానికి నిదర్శనం అని,ప్రాజెక్టును పూర్తి చేయడంలో గతంలో ఉన్న ఇప్పుడు ఉన్న పాలకులు పూర్తిస్థాయిలో విఫలమయ్యారని సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు ఎస్ వీరయ్య విమర్శించారు.ఇప్పటికైనా బస్వాపూర్ రిజర్వాయర్ నిర్మాణం పూర్తి కొరకు వెంటనే రూ.500 కోట్లు నిధులు విడుదల చేసి,నిర్వాసితులకు నష్టపరిహారం పూర్తిస్థాయిలో చెల్లించాలని ప్రభుత్వాన్ని వారు కోరారు.మంగళవారం సిపిఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బస్వాపూర్ రిజర్వాయర్ ప్రాజెక్టు పనులను పరిశీలన మరియు రిజర్వాయర్లో భూములు గ్రామాలు కోల్పోతున్న బస్వాపురం రైతులతో,లప్పనాయక్ తండా,తిమ్మాపురం,చొక్లనాయక్ తండా నిర్వాసితులతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహించిన అనంతరం ప్రాజెక్టు పరిధిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వీరయ్య పాల్గొని మాట్లాడుతూ మొదటి నుంచి సిపిఎం పార్టీ రాష్ట్రంలో చిన్న చిన్న ప్రాజెక్టులు తక్కువ ఖర్చుతో పూర్తి చేయాలని గత బిఆర్ఎస్ ప్రభుత్వంకు పలుమార్లు చెప్పిన పట్టించుకోక అనేక ప్రాజెక్టులను అసంపూర్తిగా వదిలేసి గద్దె దిగిందని,ప్రస్తుతం అధికారం చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం కూడా చిన్న ప్రాజెక్టుల విషయంలో అదే దిశగా అడుగులు వేస్తుందని విమర్శించారు.కేవలం 500 కోట్ల రూపాయల కేటాయిస్తే బస్వాపురం ప్రాజెక్టు పూర్తయి వేలాది



ఎకరాల సాగులోకి వస్తుందని దానితో రైతులకు,వ్యవసాయ కూలీలకు,వృత్తిదారులకు ఉపాధి దొరుకుతుందని తెలియజేశారు.ఈ ప్రాజెక్టు పూర్తిస్థాయి నిర్మాణం కోసం,నిర్వాసితుల సమస్యల పరిష్కారం కోసం ఈ ప్రాంత ఎమ్మెల్యేలు,ఎంపీ ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు.ఒక ప్రభుత్వం ప్రారంభించిన ప్రాజెక్టును మరొక ప్రభుత్వం పూర్తి చేయడంలో విముఖత వ్యక్తం చేస్తున్నాయని విమర్శించారు.బస్వాపురం ప్రాజెక్టు 2009 సంవత్సరంలో వైయస్ రాజశేఖర్ రెడ్డి శంకుస్థాపన చేయగా,బిఆర్ఎస్ ప్రభుత్వ హయంలో 90% ప్రాజెక్టు నిర్మాణం పూర్తయ్యిందని అధికారులు చెబుతున్న ఎందుకు నిర్వాసితులకు పూర్తి నష్టపరిహారం,మరియు రైతులకు సాగునీరు అందించడం లేదని వారు ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.బస్వాపురం ప్రాజెక్టు నిర్మాణం పూర్తయితే మూసి నది కాలుష్యం నుండి ఈ ప్రాంతం కొంతవరకన్న ఉపశమనం లభిస్తుందని తెలిపారు.నిర్వాసిత గ్రామమైన చొక్లానాయక్ తండకు సంబంధించి ఇంతవరకు ఒక్క రూపాయి కూడా నష్టపరిహారం ఇవ్వలేదని అన్నారు.సుమారు పదహారు సంవత్సరాల నుంచి ప్రాజెక్టు పనులు ప్రారంభమైన ఇంతవరకు ఎందుకు నిధులు కేటాయించలేదని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.గ్రామంలో భూ నిర్వాసితులు భూములు అమ్ముకోలేక,అప్పులు కట్టలేక తమ పిల్లల పెళ్ళిలు చేయలేక ఇబ్బందులు పడుతున్నారని,మా క్షేత్రస్థాయి పరిశీలనలో తేలింది అని అన్నారు.ప్రభుత్వ భూమి మార్కెట్ రేటు వేరు రిజిస్ట్రేషన్ రేటు వేరు అని,ప్రభుత్వ భూమి రిజిస్ట్రేషన్ రేటు ప్రకారం రైతులు చాలా కోల్పోతున్నారని,అయినప్పటికీ నష్టపరిహారం ఇప్పటిలో సంవత్సరాలు తరబడి ఉండడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు.2013 భూ సేకరణ చట్టప్రకారం భూమికి భూమి ఇవ్వాలని డిమాండ్ చేశారు.భూ



నిర్వాసితులకు ఇండ్లు ఇండ్ల స్థలాలతో పాటు ఇందిరమ్మ ఇండ్లలో కూడా అవకాశం కల్పించి బాధితులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని వారు డిమాండ్ చేశారు.సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎండి జహంగీర్ మాట్లాడుతూ గతంలో భూ నిర్వాసితుల పక్షాన సిపిఎం ఆధ్వర్యంలో అనేక పోరాటాలు నిర్వహించామని అన్నారు.ఇప్పటికైనా ప్రభుత్వము నిర్వాసితులకు రావలసిన డబ్బులకు అందించాలని 2013 భూ సేకరణ చట్టం ప్రకారం రైతులతో పాటు భూమి మీద ఆధారపడిన వ్యవసాయ కార్మికులకు,వృత్తిదారులకు కూడా నష్టపరిహారం చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఇప్పటికైనా ప్రాజెక్టు నిర్మాణం కోసం,నిర్వాసితుల సమస్యల పైన ప్రభుత్వము వెంటనే స్పందించాలని లేకపోతే సిపిఎం ఆధ్వర్యంలో భూ నిర్వాసితులతో పెద్ద ఎత్తున పోరాటాలు,ఆందోళనలు కొనసాగిస్తామని ప్రభుత్వాన్ని వారు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ,బట్టుపల్లి అనురాధ,జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కల్లూరి మల్లేశం,దాసరి పాండు,జిల్లా కమిటీ సభ్యులు కోమటిరెడ్డి చంద్రారెడ్డి,దయ్యాల నర్సింహ,సిర్పంగి స్వామి,మాయ కృష్ణ,గడ్డం వెంకటేష్,మద్దేపురం రాజు,మండల కార్యదర్శి పల్లెర్ల అంజయ్య,మండల కార్యదర్శివర్గ సభ్యులు కొంద అశోక్,అన్నంపట్ల కృష్ణ,కొండమడుగు నాగమణి,బస్వాపురం శాఖ కార్యదర్శి మచ్చ భాస్కర్,మండల,పట్టణ కమిటీ సభ్యులు మధ్యపురం బాల నరసింహ,మోట ఎల్లయ్య,కొండాపురం యాదగిరి,లక్ష్మీ నరసయ్య,కల్లూరి నాగమణి,వల్లాస్ అంజయ్య,ప్రజా సంఘాల నాయకులు ఈర్లపల్లి ముత్యాలు,వడ్డేబోయిన వెంకటేష్,దయ్యాల మల్లేశం,మాటూరి కవిత,నరాల చంద్రయ్య,యండి బాబు,వేముల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఇన్ సర్వీస్ టీచర్లకు టెట్ నుండి మినహాయింపు ఇవ్వండి

## లోక్సభ సభ్యులు ధర్మపురి అరవింద్ పిఆర్టియుటి ఎస్ వినతి

జగిత్యాల నవంబర్ 11 జన సముద్రం జిల్లా ప్రతినిధి

2010కి ముందు నియామకం నియామకమైన ఉపాధ్యాయులు టెట్ అర్హత లేనందున గత సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం 2010 కు ముందు నియామకమైన ఉపాధ్యాయులకు విద్య హక్కు చట్టంలోని సెక్షన్ 23 ను సవరిస్తూ టెట్ నుండి మినహాయింపునిస్తూ కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ కి విన్నవించవలసిందిగా పిఆర్టియు టిఎస్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్ష



ప్రధాన కార్యదర్శులు బోయిని పెల్లి ఆనంద్ రావు,యాళ్ల అమర్నాథ్ రెడ్డి నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అరవింద్ కి వినతి పత్రం అందజేశారు.

**ఈ సందర్భంగా మాట్లాడుతూ,** సెప్టెంబర్ 1 తేదీన సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం ఐదు సంవత్సరాల పైబడి ఉన్న ఉపాధ్యాయులకు, ఐదు సంవత్సరాలు లోపల సర్వీసు ఉన్న ఉపాధ్యాయులకు పదోన్నతి పొందాలంటే తప్పనిసరిగా టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్ పాస్ కావాలని ఆదేశాలు జారీ చేశారు.విద్యా హక్కు చట్టం 2009 తేదీ 23-8-2010 నుండి దేశవ్యాప్తంగా అమల్లోకి వచ్చింది. విద్యాహక్కు చట్టం 2009 ప్రకారం 2010 తర్వాత నియామకమైన ఉపాధ్యాయులందరూ టెట్ అర్హత కలిగి ఉన్నారు.

2010 కు ముందు నియామకమైన ఉపాధ్యాయులకు ఈ మినహాయింపు వల్ల రాష్ట్ర వ్యాప్తంగా 40,000 మంది ఉపాధ్యాయులు,దేశవ్యాప్తంగా 25 లక్షల మంది ఉపాధ్యాయులకు న్యాయం జరుగుతుందని అన్నారు.

# కనులకు శోభాయానంగా కార్తీక కోటి దీపోత్సవం...

## కార్తీక దీప కాంతులతో మెరిసిన పాలెం వెంకన్న దేవాలయం..

జన సముద్రం న్యూస్ 11 నవంబర్ బిజినపల్లి మండలం

బిజినపల్లి మండలం పరిధిలో పాలెం గ్రామంలో తోటపల్లి సుబ్రహ్మణ్యం శర్మ స్మారకార్థం అలర్మేల్ మంగ సమేత వేంకటేశ్వర స్వామి దేవాలయ ఆవరణలో ఆధ్యాత్మిక సాంస్కృతిక సాహితీ కార్యక్రమాలు అంగరంగ వైభవంగా జరిగాయి.అందులో భాగంగా కోటి దీపోత్సవ కార్యక్రమాన్ని సోమవారం రాత్రి ఆలయ ఆవరణలో దాతల సహకారంతో ప్రదోషకాలం మొదలుకొని మంగళవారం రాత్రి వరకు కోటి దీపోత్సవ కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో



నిర్వహించారు. ఆధ్యాత్మిక వక్త నల్లన్ చక్రవర్తి పద్మశ్రీ చే కార్తీక మాస దీప విశిష్టతను చక్కగా వివరించారు. కార్తీక మాసంలో దీపారాధన, విశిష్టతను సంపూర్ణంగా వివరించారు. వారిని ఆలయం నుండి శాలువలతో ఘనంగా సత్కరించారు మాజీ ఎంపీటీసీ జగన్ మోహన్ మెమొంటో అందజేశారు. కోటి దీపోత్సవం దీపారాధనలో భక్తులు,మాజీ ధర్మ కర్తలు,అభివృద్ధి కమిటీ సభ్యులు ,గ్రామ పెద్దలు. మహిళలు అధిక సంఖ్యలో భక్తిశ్రద్ధలతో పాల్గొని విజయవంతం చేశారు.దీప ప్రజ్వలన కావలసిన సామగ్రి అంతయు దాతల సహకారంతో ఏర్పాటు చేశామని, దీపారాధన అనంతరం స్వామివారికి నివేదించిన ప్రసాదాన్ని భక్తులందరికీ వితరణ చేశారని ఆలయ చైర్మన్ మనుసాని విష్ణు మూర్తి,కార్యనిర్వహణాధికారి. సీ హెచ్ రంగారావు లు తెలిపారు.కోటి దీపోత్సవ కార్యక్రమంలో వివిధ గ్రామాల నుండి వచ్చిన భక్తులు, మహిళలు,చిన్నారులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

# జమ్మికుంట లోని రాయల్ బేకరి లో ఫుడ్ సెఫ్టీ అధికారుల దాడులు

జనసముద్రం న్యూస్ జమ్మికుంట నవంబర్ 11

జమ్మికుంట పట్టణంలోని రాయల్ బేకరీలో ఫుడ్ సేఫ్టీ అధికారులు తనిఖీలు నిర్వహించారు. అనంతరం ఫుడ్ సేఫ్టీ అధికారి అంకిత్ రెడ్డి మాట్లాడుతూ... బేకరీలో కాలం చెల్లిన క్రీమ్స్ వాడుతున్నారని, రాయల్ బేకరీ వారు బేకరీ కే పర్మిషన్ తీసుకున్నారు. కానీ మ్యానుఫ్యాక్చరింగ్ లైసెన్స్ తీసుకోకుండా తినుబండారాలు తయారు చేస్తున్నారని అపరిశుభ్ర పరిసరాల్లో కేక్స్ తయారు చేస్తున్నారని వారికి నోటీసులు జారీ చేసినట్లు తెలిపారు. బేకరీ వారు తయారుచేసిన ఒక కేకును టెస్టింగ్ కోసం ల్యాబ్ పంపించినట్లు తెలిపారు.

# ప్రమాదంలో మరణించిన దేవరాజుకు స్నేహితుల సాయం

## 1,20,000/- అద్విక పేరుతో సుకన్య సమృద్ధి యోజన ఖాతాలో జమ

జనసముద్రం న్యూస్ 11 నవంబర్ ఎల్కతుర్తి మండలం



ఎల్కతుర్తి, మండలం సూరారం గ్రామానికి చెందిన బాసుమల్ల దేవరాజు ఇటీవల జరిగిన బస్సు ప్రమాదంలో దుర్మరణం చెందడంతో కుటుంబ ఆర్థిక పరిస్థితి కష్టాల్లో పడింది. ఈ నేపథ్యాన్ని గమనించిన దేవరాజు చిన్ననాటి స్నేహితులు కార్మెల్ కాన్వెంట్ హైస్కూల్, ఎల్కతుర్తి 2012%-%13, 10వ తరగతి బ్యాచ్ స్నేహితులు కుటుంబానికి అండగా నిలిచారు.దేవరాజు కుమార్తె బాసుమల్ల అద్విక భవిష్యత్తు కోసం స్నేహితులు కలిసి ?1,20,000/- (ఒక లక్ష ఇరవై వేల రూపాయలు) సేకరించి, అద్విక పేరుతో పోస్టాఫీసులోని సుకన్య సమృద్ధి యోజన ఖాతాలో జమ చేశారు.

ఈ కార్యక్రమంలో దేవరాజు కుటుంబ సభ్యులు బాసుమల్ల శ్రావణి, కుమార్తె అద్విక, స్నేహితులు మరుపాక సందీప్, మద్దెల వినయ్ తదితరులు పాల్గొన్నారు. స్నేహబంధం విలువను నిలబెట్టిన ఈ చర్యకు గ్రామస్తులు అభినందనలు తెలిపారు.

# ఆకస్మిక తనిఖీ

జనసముద్రం, చిన్న శంకరంపేట మండలం, నవంబర్ 11, మెదక్ జిల్లా:

చిన్న శంకరంపేట మండలం గజ గట్లపల్లి ఎంపీపీఎస్ పాఠశాల లో మండల విద్యాధికారి ఎంఈఓ పుష్పవేణి ఆకస్మికంగా తనిఖీ చేసారు.తరగతి గదులలోకి వెళ్లి విద్యార్థుల కనీస అభ్యసన సామర్థ్యాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేసారు.పాఠశాలలోని పలు రికార్డులు పరిశీలించారు.ఎఫ్ ఎల్ ఎన్ బోధనా పద్ధతితో పాటు, వ్యక్తిగత పద్ధతులతో కూడా విద్యార్థులకు అర్థం అయ్యే విధంగా అంకితభావంతో బోధించాలని ప్రధానోపాధ్యాయునికి, ఉపాధ్యాయులు రమేష్, కవిత కు సూచించారు.





విద్యార్థులకు కూడా చదువు యొక్క ప్రాముఖ్యతను చక్కగా వివరించారు.

# దండేపెల్లి గ్రామ రోడ్ దుర్దశపై గ్రీవెన్స్ సెల్‌లో ఫిర్యాదు

## దళితరత్న అవార్డు గ్రహీత రేణికుంట్ల సాంబయ్య

జనసముద్రం న్యూస్ 11 నవంబర్ ఎల్కతుర్తి మండలం



ఎల్కతుర్తి మండలం దండేపెల్లి గ్రామానికి చెందిన దళితరత్న అవార్డు గ్రహీత రేణికుంట్ల సాంబయ్య హనుమకొండ కలెక్టరేట్ కార్యాలయంలోని గ్రీవెన్స్ సెల్‌కి ఫిర్యాదు అందజేశారు.దండపెల్లి నుండి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వరకు, అక్కడి నుండి ఎస్సీ (సంబాల) వాడ మీదుగా, ఎల్కతుర్తి కాకతీయ కాలువ వరకు కనెక్ట్ అయ్యేదారి ప్రస్తుతం పూర్తిగా దెబ్బతిన్న పరిస్థితిలో ఉందని తన దరఖాస్తులో పేర్కొన్నారు.

ఇటీవల కురిసిన వర్షాల వల్ల మట్టి రోడ్ పూర్తిగా చీలిపోగా, కంకరమట్టి పొలాల లోనికి కొట్టుకుపోవడంతో అనేక పెద్ద గుంతలు ఏర్పడ్డాయని తెలిపారు. "ఒక్కో గుంత సుమారు 2 గజాల లోతు, 3 గజాల పొడవు కలిగి ఉండటం వల్ల రహదారి పూర్తిగా వాడుకకు అనర్హంగా మారింది" అని సాంబయ్య వివరించారు.

ప్రస్తుతం దండేపెల్లి, సూరారం, పోలాలపల్లె, ఎల్కతుర్తి గ్రామాల రైతులు పంటలు కోయడానికి, ఎడ్లబండ్లు, ట్రాక్టర్లు, ద్విచక్ర వాహనాలు కూడా ఈ రోడ్డు మీదుగా వెళ్లలేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని చెప్పారు. కాలినడకన వెళ్లడానికే కూడా ప్రమాదం ఉన్న స్థితి ఏర్పడిందని పేర్కొన్నారు.

వెంటనే సంబంధిత అధికారుల దృష్టిని ఈ సమస్యపై నిలిపి, రహదారిని తక్షణమే మట్టి రోడ్డుగా సరిదిద్దాలని సాంబయ్య గ్రీవెన్స్ సెల్‌లో దరఖాస్తు చేశానని తెలియచేశారు.

# జాతీయ విద్యా దినోత్సవ వేడుకలు

జనసముద్రం న్యూస్ హుజూరాబాద్ నవంబర్ 11

మంగళవారం రోజున హుజూరాబాద్ కు చెందిన గంగిశెట్టి మధురమ్మ మెమోరియల్ ట్రస్ట్ హుజూరాబాద్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హై స్కూల్ బాలుర నందు జాతీయ విద్యా దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రస్టు నిర్వాహకులు గంగిశెట్టి జగదీశ్వర్ మాట్లాడుతూ భారతదేశానికి కేంద్ర మొదటి విద్యా శాఖ మంత్రి అయిన మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి సందర్భంగా జాతీయ విద్యా దినోత్సవం జరుపుకుంటామని తెలిపారు .అనంతరం ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు శ్రీ భవాని మాట్లాడుతూ ప్రపంచాన్ని మార్చగల అత్యంత శక్తివంతమైన ఆయుధము చదువు మాత్రమేనని, చదువుతోనే సమాజాన్ని మార్చవచ్చని, ఎంత ఎక్కువ చదివితే అంత ఎక్కువగా ఎదుగుతారని విద్య అనేది మనిషిని చీకటి నుండి వెలుగులోకి తీసుకొని దీపం లాంటిదని తెలియజేశారు. అనంతరం మధురమ్మ మెమోరియల్ ట్రస్ట్ విద్యా దినోత్సవ సందర్భంగా పాఠశాలలో గల 80 మంది విద్యార్థులకు ప్రతి విద్యార్థికి రెండు పెన్నులు చొప్పున ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు శ్రీ భవాని మరియు ఉపాధ్యాయుల చేతుల మీద విద్యార్థులకు అందించారు. కార్యక్రమంలో ట్రస్ట్ నిర్వాహకులు గంగిశెట్టి జగదీశ్వర్ విద్యార్థులతోని నినాదాలు చేయించారు..



జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం
బుధవారం,నవంబర్, 12.2025

# ప్రైవేట్ స్కూల్ యాజమాన్యం (ట్రాస్మా)ఆధ్వర్యంలో ఉపాధ్యాయుని రాలికి ఆర్థిక సహాయం

**మహాబూబబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ నవంబర్ 11**



మహబూబాబాద్ జిల్లా యాజమాన్యం ట్రస్వ ఆధ్వర్యంలో జిల్లాలోని కృష్ణవేణి పాఠశాలలో పనిచేస్తున్న నాగుల నాగమణి వారి భర్త ప్రసాద్కు ఇటీవలనే క్యాన్సర్ బారిన పడ్డాడు అతనికి వైద్యానికి ఖర్చు బాగా అవుతుంది ఇది గమనించిన ప్రిన్సిపల్ భూపాల్ రెడ్డి జిల్లా యాజమాన్యం దృష్టికి తెలియజేయగానే జిల్లా అధ్యక్షులు చిర్రా యకాంతం గౌడ్ ఆధ్వర్యంలో ఈరోజు కృష్ణవేణి పాఠశాలలో సదరు మహిళా టీచర్ కు 30 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఏకాంతం గౌడ్ జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ మన పాఠశాలలో పనిచేస్తున్న వారు అంటే మన కుటుంబ సభ్యులు వారు దుఃఖంలో ఉన్నప్పుడు మన సహాయం చేయకుండా ఎలా ఉండగలం అందుకనే వెంటనే స్పందించి అందరి యాజమాన్యాల సహకారంతో ఈ ఆర్థిక సాయం అందజేయడం జరిగింది. ఇలాంటి కార్యక్రమాలు మునుముందు తప్పకుండా ఎవరైనా ఆపదలో ఉన్నవారికి ఆదుకుంటామని తెలియజేశారు ఇంకా ఈ కార్యక్రమంలో ట్రస్మా సెక్రటరీ అప్పారావు ట్రెజరర్ నరేష్ రెడ్డి వైస్ ప్రెసిడెంట్ సురేష్ మండల్ ప్రెసిడెంట్ కృష్ణమూర్తిలు ఇంకా వివిధ ప్రవేటు పాఠశాల కరస్పాండెంట్ లు భూపాల్ రెడ్డి, శ్రీనివాస్, మల్లారెడ్డి, సాబీర్,సురేష్ తదితరులు పాల్గొన్నారు

# డీఎస్పీ తనిఖీ

**జనసముద్రం న్యూస్,చిన్న శంకరంపేట మండలం, నవంబర్ 11, మెదక్ జిల్లా:**



చిన్న శంకరంపేట ఆర్ మండల పోలీస్ స్టేషన్ లో తూప్రాన్ డిఎస్పి జె నరేందర్ గౌడ్ పోలీస్ స్టేషన్ లో రికార్డ్స్ మరియు కేసు ఫైళ్లను తనిఖీ చేశారు.
అనంతరం సిబ్బందితో మాట్లాడి వారికి సరియైన సలహాలు సూచనలు వివరించారు. శంకరంపేట మండలంలో ఉన్న రౌడీలు మరియు సస్పెక్ట్ లతో మాట్లాడి వారికి సత్ప్రవర్తనతో ఉండాలని సూచించారు.వారితో పాటు రామాయంపేట సిఐపి వెంకట రాజా గౌడ్ మరియు ఎస్ఐపి నారాయణ గౌడ్, పోలీస్ స్టేషన్ సిబ్బంది ఉన్నారు.

# రైతు వేదికలో వ్యవసాయం చట్టాలపై అవగాహన సదస్సు.



**మహాబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ నవంబర్ 11**

మహబూబాబాద్ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ మహబూబాబాద్ వారి ఆధ్వర్యంలో మంగళవారం గుమ్ముదూరులోని రైతువేదిక మరియు అందులో గల అగ్రి లీగల్ ఎయిడ్ క్లినిక్ లో జరిగిన అవగహన సదస్సులో పాల్గొన్న ఏ డి ఏ శ్రీనివాస్ రావు రైతులకు, గ్రామస్తులకు వ్యవసాయ చట్టాలపై అవగాహన కల్పించారు, ఈ సందర్భంగా వారు రైతులకు, విత్తన చట్టాలు, నకిలీ విత్తనాలు, కొనుగోలు కేంద్రాల వద్ద తమ హక్కులు, సమస్యలను ఏవిదంగా పరిష్కరించుకోవాలో వారికి వివరించారు. ఇదే సదస్సులో పాల్గొన్న అసిస్టెంట్ లీగల్ డిఫెన్స్ కౌన్సెల్ పూడుగుల రాజ్ కృష్ణ మాట్లాడుతూ జిల్లాలోని రెండు రైతువేదికల్లో అగ్రి లీగల్ ఎయిడ్ క్లినిక్ పనిచేస్తున్నాయని, రైతులకు ఎటువంటి న్యాయ సహాయం కావాలన్నా పార లీగల్ వాలంటీర్ అందుబాటులో ఉంటారన్నారు. అదేవిధంగా వ్యవసాయ చట్టాలతో పాటు నిత్యజీవితంలో అవసరమయ్యే చట్టాలపై కూడా అవగాహన కల్పించుకుని అవసరమైనప్పుడు వాటిని వినియోగించుకోవాలన్నారు. మహబూబాబాద్ కోర్టులో ఈనెల 15వ తేదీన స్పెషల్ లోక్ అదాలత్ జరగనుందని ఈ సమావేశానికి విచ్చేసినటువంటి రైతులలో ఎవరికైనా రాజీపడదగిన కేసులు ఉంటే రాజీ చేసుకోవచ్చు అని ఈ సందర్భంగా వారు చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏవో తిరుపతి రెడ్డి, ఏ ఈ ఓ లు రెడ్యా, సాయి ప్రకాష్, అగ్రీ లీగల్ ఎయిడ్ క్లినిక్ పారా లీగల్ వాలంటీర్, బొడ్డుపల్లి పాపయ్య మరియు పలువురు రైతులు పాల్గొన్నారు.

# గురుకుల్ పూర్వవైభవంలో భాగంగా ఉత్తరాల ఉద్యమం

**మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (నవంబర్.11) జనసముద్రం న్యూస్**

ఘట్కేసర్ గురుకుల్ పూర్వ వైభవంలో భాగంగా ఉత్తరాల ఉద్యమం ప్రారంభించిన పూర్వ విద్యార్థి విద్యార్థులు ఘట్కేసర్ అభివృద్ధి ప్రదాత మాజీ సర్పంచ్ అబ్బసాని యాదగిరి యాదవ్ ఆధ్వర్యంలో ఉత్తరాల ఉద్యమంలో భాగంగా ప్రతి రోజు ఉత్తరలాను పోస్ట్ కార్డు ద్వారా గురుకుల్ చరిత్రను వివరిస్తూ గురుకులు ఆస్తులనుకాపాడాలి,అలాగేగురుకుల్పాఠశాల,కళాశాల ను అభివృద్ధి చేయాలని తెలంగాణా రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి మరియు రాష్ట్ర మంత్రులకు, ఎమ్మెల్యేలకు మంగళవారం నాడు 189 వ రోజున ఉత్తరాలను పోస్ట్ ద్వారా పంపించడం జరిగింది.

# మునగ సాగుతో తక్కువ పెట్టుబడి - ఎక్కువ లాభాలు : ఎంపీడీవో సంకీర్త్.

**పినపాక, నవంబర్ 11,జన సముద్రం న్యూస్.**



మునగ సాగుపై రైతులు దృష్టి సారించాలని, తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు పొందవచ్చని ఎంపీడీవో సంకీర్త్ సూచించారు. మంగళవారం పినపాక మండల కేంద్రంలో గల మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఆయన మాట్లాడారు.మునగ సాగుకు ఉపాధి హామీ పథకంలో 100% సబ్సిడీతో ఎకరానికి రూ. 1.20 లక్షలు లభిస్తాయని, మార్కెట్లో డిమాండ్ ఉందని తెలిపారు. ప్రభుత్వం రాయితీలు అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని, సంప్రదాయ పంటలకు బదులు లాభదాయకమైన మునగ సాగుపై దృష్టి పెట్టాలని రైతులకు సూచించారు. జిల్లా కలెక్టర్ సైతం మునగ సాగు చేపట్టే రైతుల కోసం ప్రత్యేక దృష్టి సారించారని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. పూర్తి వివరాలకు మండల ప్రజా పరిషత్ కార్యాలయం లో రైతులు సంప్రదించాలని కోరారు.

# నవీన్ యాదవ్ భారీ మెజారిటీ తో గెలవాలి: ఎండీ అఖిల్



**జనసముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా:**

భువనగిరి పట్టణం లోని స్థానిక ఖాజి మొహుల్ల హజరత్ జామలే బహార్ దర్గా లో కాంగ్రెస్ పార్టీ మైనారిటీ నాయకులు ఎండీ అఖిల్ గారు ప్రత్యేక ప్రధాన లొ నిర్వహించడం జరిగింది ఈ సందర్బంగా వారు మాట్లాడు తో మైనారిటీ లకు ఎల్లపుడు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుంది అని తెలిపారు కాంగ్రెస్ పార్టీ వల్ల ముస్లిం లకు 4% రిజర్వేషన్ పొందారు అని తెలిపారు రానున్న రోజులు దేశం లొ కాంగ్రెస్ పార్టీ అధికారం లొ వస్తుంది అని తెలిపారు ఈ కార్యక్రమం లొఎండీ జలీల్ లాయక్ యునస్ తదితరులు పాల్గున్నారు.

# నవంబర్ 15న నల్లగొండలో జరుగు అఖిల భారత రైతు కూలీ సంఘం ( ఏఐకేఎంఎస్)తెలంగాణ రాష్ట్ర జనరల్ కౌన్సిల్ ను జయప్రదం చేయండి.

**మహాబూబాబాద్ జిల్లా ప్రతినిధి**
**జన సముద్రం న్యూస్ నవంబర్ 11**

మహాబూబాబాద్ జిల్లాలోఈనెల 15న నల్లగొండ లో జరుగు అఖిల భారత రైతు కూలీ సంఘం ( ఏఐకేఎంఎస్ ) తెలంగాణ రాష్ట్ర జనరల్ కౌన్సిల్ కరపత్రాలు బయ్యారం మండలం ఉప్పలపాడు గ్రామంలో ఆవిష్కరించడం జరిగింది.
ఈసందర్భంగాసిపిఐ(ఎం ఎల్)న్యూ డెమోక్రసీఎస్.కె మహబూబాబాద్ జిల్లా నాయకుల ఎస్.కె. మదార్ మాట్లాడుతూ నాటి తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో నల్లగొండ జిల్లాకు పోరాటాల ఖిల్లాగా పేరుగాంచింది ఆయన అన్నారు.అలాంటి పోరాటాల చరిత్ర కలిగిన నల్లగొండ జిల్లా కేంద్రంలో అఖిల భారత రైతు కూలీ సంఘం రాష్ట్ర జనరల్ కౌన్సిల్ జరుపుకోవడం అంటే ఉద్యమ వీరుల త్యాగాలను గుర్తు చేసుకొని ముందుకు వెళ్ళడమే అని ఆయన



అన్నారు.
భారత దేశంలో రైతు కూలీలు, కౌలు రైతులు దోపిడీ,పీడనల నుండి విముక్తి పొందడానికి సమరశీలమైన పోరాటాలు చేయాల్సిన అవసరం ఉందని అన్నారు.
పాలకుల విధానాలు ఒకవైపు,ప్రకృతి వైపరిత్యాలు మరోవైపురైతులనుఆర్థికంగాఎంతో కుంగదీశాయని, వీటివలన రాష్ట్రంలో కోట్లాది రూపాయల పంట నష్టం కలిగిందని,ఇలాంటి పరిస్థితిలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులను ఆదుకోక పోగా రైతులు పండించిన పంటలకు గిట్టు బాటు ధర కల్పించే పరిస్థితి లేదని అన్నారు.
ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం కళ్ళు తెరచి అధిక వర్షాల వల్ల పంటలు నష్టపోయిన రైతులను అన్నివిధాలుగా ఆదుకోవాలని,పంటలకు గిట్టుబాటు ధరలు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ,ఈనెల 15న నల్లగొండలో జరుగు అఖిల భారత రైతు కూలీ సంఘం రాష్ట్ర జనరల్ కౌన్సిల్ లో రైతు కూలీలు అధిక సంఖ్యలో పాల్గొని విజయ వంతం చేయాలని కోరారు.
ఇంకా ఈకార్యక్రమంలో రైతు కూలీ సంఘం నాయకులు గుగులోత్ హన్మా.మహమూద్. హచ్చ.వీరన్న తదితరులు పాల్గొన్నారు

# జనగణన సర్వే పై మండల ప్రజలు అపోహలకు గురి కావొద్దు :తహసిల్దార్ గొంది గోపాలకృష్ణ.

- 7 రెవిన్యూ గ్రామాల్లో జనగణన నమూనా సర్వే.
- 6గురు సూపర్వైజర్లు,37 మంది గణకులచే సర్వే.

**పినపాక, నవంబర్ 11,జన సముద్రం న్యూస్.**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,పినపాక మండలంలోని 7 రెవిన్యూ గ్రామాలను మోడల్ సర్వేకు ఎంపిక చేసినట్లు తాసిల్దార్ గొంది గోపాలకృష్ణ తెలిపారు. ఈ మేరకు సర్వే జరుగుతున్న తీరు తెన్నులను మంగళవారంతాసిల్దార్కార్యాలయంలో విలేకరులకు వివరించారు. మండలంలోని జానంపేట,ఏడుళ్ళ బయ్యారం ,సింగిరెడ్డిపల్లి ,పినపాక, ఎల్చిరెడ్డిపల్లి, అల్లంపల్లి, గడ్డంపల్లి రెవెన్యూ గ్రామాలలో జనగణన నమూనా సర్వే నిర్వహిస్తున్నట్లు ఇప్పటికే సిబ్బందికి




ట్రైనింగ్ సైతం ఇవ్వడం జరిగిందన్నారు. ఎంతో పారదర్శకంగా నిర్వహించనున్న ఈ సర్వేకు 6గురు సూపర్వైజర్లు,37మంది గణకులను నియమించినట్లు తహశీల్దార్ తెలిపారు. ఈ సర్వే పై ప్రజలు ఎలాంటి అపోహలకు గురి కాకుండా ఇళ్లల్లోకి వచ్చిన ఘణకులకు ఖచ్చితమైన సమాచారం ఇవ్వాలని సూచించారు.మైక్ ద్వారా ఒకరోజు ముందే సర్వే చేయనున్న గ్రామస్తులకు సమాచారం అందించడం జరుగుతుందన్నారు. ఈ ఫ్రీ టెస్ట్ లో మొత్తం 34 అంశాలపై సమాచారం సేకరిస్తారని ఈనెల 30తో ఎంపిక చేయబడిన 7 గ్రామాలలో జనగణన నమూనా సర్వే పూర్తవుతుందని ఆయన తెలిపారు. ప్రజలందరూ స్వచ్ఛందంగా నమూనా సర్వేల్లో పాల్గొని విజయవంతం చేయాలని తాసిల్దార్ కోరారు.

# కాళోజి వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అస్తమించిన ప్రజాకవి డాక్టర్ అందెశ్రీ కి నివాళులు




**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి**
**జనసముద్రం న్యూస్ నవంబర్ 11**

మహబూబాబాద్ అన్న పరిధిలో ఎన్టీఆర్ స్టేడియంలో కాళోజి వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిన్న అస్తమించిన ప్రజాకవి డాక్టర్ అందెశ్రీ కి నివాళులు అర్పించే కార్యక్రమం ఉదయం ఏడు గంటలకు స్థానిక ఎన్టీఆర్ స్టేడియంలో నామిరెడ్డి వెంకట్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించడం జరిగినది.
ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ముఖ్య సలహాదారులు మైస శ్రీనివాస్ మాట్లాడుతూ డాక్టర్ అందెశ్రీ సామాన్య నిరుపేద కుటుంబంలో జన్మించి పాలేరుగా, తాపీ మేస్త్రి గా పనిచేసి, తనలో వస్తున్నటువంటి భావాలను పద్య రూపంలో చెప్పటం మొదలుపెట్టినటువంటి వ్యక్తి, వాటిని అక్షర రూపంలో చేర్చడం ద్వారా అనేక కవితలు, పాటలు అందించినటువంటి ఒక గొప్ప ఆశు కవి అని, ఈయన తన పాటల ద్వారా ప్రత్యేక తెలంగాణ ఉద్యమానికి గొప్ప ఊపును ఇచ్చినటువంటి వ్యక్తి అని, తన పాటల ద్వారా సబండ వర్గాలను తెలంగాణ ఉద్యమంలోకి రప్పించిన గొప్ప దార్శనికుడని కొనియాడారు.
ఇంకనూ ఈ సమావేశంలో ప్రధాన కార్యదర్శి పట్టాభి లక్ష్మయ్య ,కోశాధికారి సోమ విష్ణువర్ధన్, పెద్ది వెంకన్న, మేడ వెంకటేశ్వర్లు, మద్దెర్ల రాజన్న, డోలి జగదీశ్వర్, వేముల రవీందర్, బూర్ల ప్రభాకర్, శ్రీనివాస్ రెడ్డి, శ్యామ్ రావు, వెంకటేశ్వర్లు, నరేష్ రెడ్డి, సజ్జనం వెంకటేశ్వర్లు , విద్యాసాగర్, దామోదర్, శ్రీహరి, నేతుల వెంకన్న, రామకృష్ణారావు, నరసింహారావు, మోహన్, రవి, పగడయ్య, కిషన్ నాయక్, రాంబాబు, రమేష్, లాలు నాయక్, బద్రు నాయక్ ,సంధ వెంకన్న, ప్రసాద్ ,అక్కి రాము , విద్యార్థులు, యువకులు పాల్గొన్నారు.
అస్తమించిన ప్రజాకవి డాక్టర్ అందెశ్రీ కి నివాళులు అర్పించే కార్యక్రమం ఉదయం ఏడు గంటలకు స్థానిక ఎన్టీఆర్ స్టేడియంలో నామిరెడ్డి వెంకట్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించడం జరిగినది.
ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ముఖ్య సలహాదారులు మైస శ్రీనివాస్ మాట్లాడుతూ డాక్టర్ అందెశ్రీ సామాన్య నిరుపేద కుటుంబంలో జన్మించి పాలేరుగా, తాపీ మేస్త్రి గా పనిచేసి, తనలో వస్తున్నటువంటి భావాలను పద్య రూపంలో చెప్పటం మొదలుపెట్టినటువంటి వ్యక్తి, వాటిని అక్షర రూపంలో చేర్చడం ద్వారా అనేక కవితలు, పాటలు అందించినటువంటి ఒక గొప్ప ఆశు కవి అని, ఈయన తన పాటల ద్వారా ప్రత్యేక తెలంగాణ ఉద్యమానికి గొప్ప ఊపును ఇచ్చినటువంటి వ్యక్తి అని, తన పాటల ద్వారా సబండ వర్గాలను తెలంగాణ ఉద్యమంలోకి రప్పించిన గొప్ప దార్శనికుడని కొనియాడారు.
ఇంకనూ ఈ సమావేశంలో ప్రధాన కార్యదర్శి పట్టాభి లక్ష్మయ్య ,కోశాధికారి సోమ విష్ణువర్ధన్, పెద్ది వెంకన్న, మేడ వెంకటేశ్వర్లు, మద్దెర్ల రాజన్న, డోలి జగదీశ్వర్, వేముల రవీందర్, బూర్ల ప్రభాకర్, శ్రీనివాస్ రెడ్డి, శ్యామ్ రావు, వెంకటేశ్వర్లు, నరేష్ రెడ్డి, సజ్జనం వెంకటేశ్వర్లు , విద్యాసాగర్, దామోదర్, శ్రీహరి, నేతుల వెంకన్న, రామకృష్ణారావు, నరసింహారావు, మోహన్, రవి, పగడయ్య, కిషన్ నాయక్, రాంబాబు, రమేష్, లాలు నాయక్, బద్రు నాయక్ ,సంధ వెంకన్న, ప్రసాద్ ,అక్కి రాము , విద్యార్థులు, యువకులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే కోరం కనకయ్య ఆదేశానుసారం వ్యవసాయ అధికారులు దెబ్బతిన్న పంటచెలను పరిశీలించడం జరిగింది

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి**
**జన సముద్రం న్యూస్ నవంబర్ 11**

మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలం కాచనపల్లి గ్రామపంచాయతీ గ్రామంలో వరీ దెబ్బతిన్న పంట పొలాలను భారీ వర్షాలు కారణంగా పడిపోయిన వరీ పంటలు మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలం కాచనపల్లి గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న గ్రామాలలో రైతులతోపాటు వ్యవసాయ అధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకుడు పర్షిక రాజు దెబ్బతిన్న పంటచెలను పరిశీలించడం జరిగింది
కిష్టాపురం మోట్లగూడెం మూల పోచారం
రామన్నపేట కాచనపల్లి గ్రామపంచాయతీ గ్రామాలలో రెండు రోజులుగా భారీ వర్షాలు కురవడంతోవాగు పొంగిపొర్లడంతో పంటపోలాలపై



భారీగా వరద రావటంతో పూర్తిగా వరి చేను నష్టం సందర్శించి రైతుల వద్దకు వెళ్లి వారి యొక్క పంటల నష్టాన్ని కూడా పరిశీలించడం జరిగింది పంటలు మునిగి పూర్తిగా పడిపోయింది వరి సెల్లు రైతుల ఆందోళన చెందుతూ రైతులు కోరుకుంటున్నారు వారు పర్షిక రాజు మాట్లాడుతూ ప్రభుత్వ



ఆదుకోవాలి వ్యవసాయ అధికారి ఏఈఓ అఖిల్ పంట ఎంత నష్టం జరిగిందని గుర్తించడం వారు ప్రభుత్వానికి నివేదిక పంపిస్తా మని రైతులకు మీరు ఆందోళన చెందవద్దు ధైర్యంగా ఉండండి ప్రభుత్వం ఆదుకుంటుంది అని మాట్లాడారు రైతులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## సంసాయ్ హ్యుందాయ్ భువనగిరి లో నూతన హ్యుందాయ్ వెన్యూ ఆవిష్కరణ.



**జనసముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా:**
ప్రఖ్యాత ఆటోమొబైల్ సంస్థ సంసాయ్ హ్యుందాయ్, భువనగిరి లో నూతన హ్యుందాయ్ వెన్యూ 2025 మోడల్ కారును ఘనంగా ఆవిష్కరించారు. ఈ ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా భువనగిరి సి.ఐ శ్రీ కె. రమేష్ గారు, లైబ్రరీ చైర్మన్ శ్రీ ఎం.డి. అవైస్ రహ్మాన్ చిష్టీ గారు, మరియు సి.ఆర్.టి.వి. జర్నలిస్టు శ్రీ చిరంజీవి పాల్గొని కొత్త వెన్యూ కారును ఆవిష్కరించారు.

**ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ**
కొత్త హ్యుందాయ్ వెన్యూ 2025 అత్యాధునిక సాంకేతికత, భద్రతా ప్రమాణాలు, మరియు ఆకర్షణీయమైన రూపకల్పనతో వినియోగదారుల మనసును గెలుచుకుంటుందని తెలిపారు. యువత మరియు కుటుంబ వినియోగదారుల కోసం ఇది ఒక సరైన ఎంపిక అని అభిప్రాయపడ్డారు.
సంసాయ్ హ్యుందాయ్ భువనగిరి ప్రతినిధులు మాట్లాడుతూ ు కొత్త వెన్యూ బోల్డ్ డిజైన్, స్మార్ట్ కనెక్టివిటీ, మరియు అధిక మైలేజ్ ఫీచర్లతో మార్కెట్లో ప్రత్యేక స్థానాన్ని సంపాదిస్తుందని వివరించారు. వినియోగదారుల కోసం టెస్ట్ డ్రైవ్ సౌకర్యం, సులభమైన ఫైనాన్స్ ఆఫర్లు, మరియు ప్రత్యేక ప్రారంభ ఆఫర్లు అందుబాటులో ఉన్నాయని తెలిపారు.

## జిల్లా గ్రంథాలయ సంస్థ అబ్దుల్ కలాం చిత్రపటానికి ఘనంగా నివాళులు...



**జనసముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా:**
జిల్లా కేంద్ర గ్రంథాలయం భువనగిరి నందు స్వాతంత్ర్య సమరయోధుడు, దేశ తొలి విద్యా శాఖ మంత్రి, భారతరత్న శ్రీ అబ్దుల్ కలాం ఆజాద్ గారి జయంతి సందర్భంగా జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు ఎండి . అవైస్ ఉర్ రహమాన్ చిస్తీ ఆ మహనీయుని చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించినారు.
అబుల్ కలామ్ గారి జయంతి రోజున జాతీయ విద్యా దినోత్సవం, మైనారిటీ సంక్షేమ దినోత్సవం నిర్వహించడం హర్షణీయం అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి యం. సుధీర్ గారు, పట్టణ పుర ప్రముఖులు.,జిల్లా గ్రంథాలయ సిబ్బంది మరియు పాఠకులు పాల్గొన్నారు.


## తెలంగాణ రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి పర్యటన,



**జనసముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి నవంబర్ 11:**
చెన్నూర్ నియోజకవర్గం శాసనసభ్యులు, రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి బుధవారం రోజున చెన్నూరు నియోజకవర్గంలో పర్యటించనున్నారని ఉన్నారని మంత్రి కార్యాలయం సిబ్బంది పత్రిక ప్రకటనలో తెలియజేశారు, ఉదయం 9 గంటలకు జైపూర్ మండల కేంద్రంలోని కస్తూర్బా నూతన స్కూల్ భవనం ప్రారంభోత్సవం, ఉదయం 10 గంటలకు భీమారం గొల్లవాగు ప్రాజెక్టులో రాష్ట్ర ప్రభుత్వం పంపిణీ చేస్తున్న ఉచిత చేప పిల్లలను గోల్లవాగు ప్రాజెక్టులో విడుదల చేస్తారని, చెన్నూర్ మండలం శివలింగపూర్ గ్రామంలోని జి. ఆర్, ఆర్, కాటన్ ఇండస్ట్రీలో సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రం ప్రారంభిస్తారని, మధ్యాహ్నం 12 గంటలకు కోటపల్లి మండలం దేవులవాడ గ్రామంలో నూతన సబ్ సెంటర్ భవనం ప్రారంభోత్సవం చేసున్నారని కాంగ్రెస్ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు

## భీమారం పోలీసుల ఆధ్వర్యంలో వాహనాల తనిఖీ,






**జనసముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి నవంబర్ 11:**
మంచిర్యాల-చెన్నూరు ప్రధాన రహదారిలో భీమారం వద్ద మంగళవారం రోజున భీమారం పోలీసుల ఆధ్వర్యంలో వాహనాలను ఆపి తనిఖీ నిర్వహించారు, భీమారంఎస్ఐకె.శ్వేత మాట్లాడుతూ పోలీస్ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు వాహనాల తనిఖీ నిర్వహిస్తున్నట్టు, ప్రభుత్వ నిషేధిత వస్తువులు ఏమైనా తరలిస్తే పట్టుకోవడం జరుగుతుందని అన్నారు, ఈ కార్యక్రమంలో చెన్నూరు సిఐ దేవేందర్ రావు, భీమారం పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

## గీత పని వారల సంఘం కరీంనగర్ జిల్లా నూతన కమిటీ ఎన్నిక



**కరీంనగర్(జనసముద్రం న్యూస్):**
తెలంగాణ రాష్ట్ర గీత పనివారల సంఘం కరీంనగర్ జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశం బద్దం ఎల్లారెడ్డి భవన్ లో జరిగింది. జిల్లా నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగిందని రాష్ట్ర కో- కన్వీనర్ బొమ్మగాని నాగభూషణం గౌడ్ ప్రకటించారు. జిల్లా అధ్యక్షులుగా నేరెళ్ల సదానందం గౌడ్ ప్రధాన కార్యదర్శిగా న్యాలపట్ల రాజుగౌడ్ ఉపాధ్యక్షులుగా బండారి తిరుపతి గౌడ్, ఆకుల రాజయ్య గౌడ్, తాళ్లపల్లి చంద్రయ్య గౌడ్ సహాయ కార్యదర్శులుగా బుర్ర అశోక్ గౌడ్ బండారిపల్లి వెంకటేశం గౌడ్, రంగు శ్రీనివాస్ గౌడ్, కోశాధికారిగా బుర్ర మల్లయ్య గౌడ్ లతోపాటు 17 మందితో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగిందని నాగభూషణం గౌడ్ తెలిపారు. నూతనంగా ఎన్నికైన జిల్లా అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి నేరెళ్ల సదానందం గౌడ్, న్యాలపట్ల రాజు గౌడ్ మాట్లాడుతూ జిల్లాలో గీత పనివారల సంఘం బలోపేతంకై అన్ని గ్రామాల్లో మండలాల్లో సభ్యత్వం చేర్పించి గీత కార్మికుల సమస్యలు తెలుసుకుని భవిష్యత్తు పోరాటాలకు గీత కార్మికులను సన్నద్ధం చేస్తామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు గీత కార్మికులకు ఇచ్చిన హామీల అమలు కోసం రానున్న కాలంలో ఉద్యమ కార్యచరణ చేపడతామని వారు తెలిపారు.

## స్కూల్ వాహనాల్లో పరిమితికి మించి పిల్లను తరలిస్తే కేసులు



**జనసముద్రం న్యూస్ రాజన్న సిరిసిల్ల జిల్లా రూరల్ (నవంబర్ 11 )**
వాహనాల టాక్స్ ను క్రమం తప్పకుండా చెల్లించాలి పన్ను చెల్లించని వాహనాలకు భారీ జరిమానా నిరంతర రవాణా శాఖ ఆధ్వర్యంలో వాహన తనిఖీలు మోటర్ వాహన తనిఖీ అధికారి వంశీధర్ స్కూల్ వాహనాల్లో పరిమితికి మించి విద్యార్థులను తరలిస్తే అట్టి వాహనాలను గుర్తించి కేసులు నమోదు చేస్తామని రాజన్న సిరిసిల్ల జిల్లా మోటర్ వాహన తనిఖీ అధికారి ( ఎంవిఐ) వంశీధర్ అన్నారు వేములవాడ పట్టణంలోని తిప్పాపూర్ బస్టాండ్ ప్రాంతంలో సిరిసిల్ల మోటర్ వాహన తనిఖీ అధికారి వంశీధర్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున వాహనల తనిఖీ చేపట్టారు ఈ సందర్భంగా వంశీధర్ మాట్లాడుతూ పన్నులు చెల్లించని ఫిట్నెస్ లేని ఓవర్ లోడ్ ఉన్న వాహనాలను గుర్తించి జరిమానాలు విధించారు జిల్లాలో వాహన తనిఖీలు నిరంతరం సాగుతాయని పన్నులు చెల్లించకుండా ఫిట్నెస్ లేకుండా రహదారుల పైకి వస్తే వాహనాలను సీజ్ చేయడంతో పాటు భారీ జరిమానా తప్పదని స్పష్టం చేశారు ఈ కార్యక్రమంలో ఆయన వెంట రవాణా శాఖ ఏఎంవిఐ పృధ్విరాజ్ వర్మ కానిస్టేబుల్స్ సౌమ్య రమ్య ప్రశాంత్ పాల్గొన్నారు.

## స్వచ్ఛమైన గాలి కోసం సకల జనులం కృషి చేద్దాం!:
## హరిత మిత్ర అవార్డు గ్రహీత దైద వెంకన్న.

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి**
**జన సముద్రం న్యూస్ నవంబర్ 11**
మహబూబాబాద్ పట్టణం లో ఇందిరా నగర్ కాలానికి చెందిన బెతమల్ల యమునా రవీందర్ దంపతుల కూతురు అన్న ప్రసన్న సందర్భంగా ప్రజా హృదయం స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపకులు హరిత మిత్ర అవార్డు గ్రహీత దైద వెంకన్న ఆధ్వర్యంలో వారికి మొక్కలు బహుకరించారు.
ఈ సందర్భంగా మాట్లాడుతూ......
పర్యావరణాన్ని పరిరక్షించేందుకు అందరం కలిసి మన అమ్మల పేరుతో ఒక మొక్క నాటాలని తెలిపారు



తెలంగాణ లో 4 కోట్ల మందికి 1 కోటి 60 వేల వృక్షాలు ఉంటే ప్రతి ఒక్కరికి స్వచ్ఛమైన గాలి వస్తుంది అందరు సంపూర్ణ ఆరోగ్యంతో జీవిస్తారు. సకాలంలో వర్షాలు కురుస్తాయి. నీటి కోరాతకూడ ఉండదు అని అన్నారు.
అలాగే మహబూబాబాద్ జనాభా ఒక లక్ష ఈ జనాభాకి 40 వేల వృక్షాలు కావాలి మనకు ఇన్ని వృక్షాలు ఉన్నాయా లేదా ఒక్కసారి ఆలోచించండని కోరుతూ మీరు కూడా పర్యావరణ పరిరక్షణ కోసం కృషి చేయాలని కోరారు
ఈ కార్యక్రమంలో కొండపాకల కృష్ణ దంపతులు సునంద. బేత మల్ల కమలమ్మ.భైగల్ల పద్మ. శ్రీహరి. ప్రియాంక దేవయ్య తదితరులు పాల్గొన్నారు.

## సైనిక గురుకుల పాఠశాలలో స్నేహిత కార్యక్రమం
## స్నేహిత కార్యక్రమం రెండవ దశలో పాల్గొన్న మండల అధికారులు




**చొప్పదండి(జనసముద్రం న్యూస్):**
తేది:11.11.2025 కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేల సత్పతి గారి ఆధ్వర్యంలో నడుస్తున్న స్నేహిత రెండో దశ ప్రోగ్రాంలో భాగంగా నేడు చొప్పదండి మండల కేంద్రంలో గల సాంఘిక సంక్షేమ గురుకుల సైనిక్ పాఠశాల రుక్మాపూర్ లో నిర్వహించారు.
ఈ కార్యక్రమంలో ప్రభుత్వయాజమాన్యం అధికారులు అనగా మండల విద్యాధికారి, మండల పరిషద్ అభివృద్ధి అధికారి, మండల వైద్యాధికారి, టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్, షీటీం ఇంచార్జి, గ్రామ కార్యదర్శి, ఆశ వర్కర్స్ పాల్గొన్నారు. పిల్లలు మంచి ప్రవర్తనతో మెదలుకోవాలని, ఆరోగ్య సమస్యలు లేకుండా ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని మొబైల్ ఫోన్స్ కు దూరంగా ఉండాలని, మొబైల్స్ వాడడం వలన శారీరక శ్రమ తగ్గి ఊబకా యానికి దారితీస్తుందని, న్యూరోన్స్ అధికంగా స్పందించడం వలన పక్షవాతం, గుండె జబ్బులు, కంటి జబ్బులు వచ్చే అవకాశాలు చాలా ఉన్నాయని డిస్ట్రిక్ ఇమ్యూనైజషన్ ఆఫీసర్ డా.సాజిదా అతోహ మరియు మెడికల్ ఆఫీసర్,డా. అరుణ తెలిపారు. ర్యాగింగ్ చేయడం వలన విద్యార్థులు పోలీస్ కేసుల్లో ఇరుక్కుపోయి ఉన్నత చదువులు చదవకుండా అడ్డంకులు ఏర్పడి జీవితాలను స్వయంగా నాశనం చేసుకునే వారు అవుతారని వారి తల్లిదండ్రులకు కూడా జైలు శిక్ష పడుతుందని అన్నారు షీటీం ఇన్చార్జి ఏ.స్వప్న మాట్లాడుతూ గుడ్ టచ్ బ్యాడ్ టచ్ ల గురించి విద్యార్థులకు చెప్పారు. "లుక్కులకు దూరంగా ఉండి బుక్కులకు" దగ్గర కావాలని "గూగుల్ కన్నా గురువే మిన్న" అని చెప్పారు. ఆడపిల్లలను వేధిస్తే కఠిన చర్యలు ఉంటాయని అన్నారు. ఏంఈవో రాజ గోపాల్ మాట్లాడుతూ అన్ని ప్రభుత్వ యాజమాన్యాలు మీ ముందు ఉన్నాయని మీకు ఎలాంటి సందేహాలు ఉన్నా మీరు అడిగితే మేము తీరుస్తామని చెప్పారు. టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ సురేందర్ మాట్లాడుతూ ముఖ్యంగా చిన్నపిల్లలు ఎవరైనా తెలియని వ్యక్తులు చాకోలెట్స్ లాంటి తినుబండారాలు ఇస్తే తీసుకోవద్దని వాటిలో మత్తుమందు గంజాయి లాంటివి కలిపి పిల్లలని ఎత్తుకెళ్లి భిక్షాటన చేయిస్తారని బందీలుగా ఉంచుకొని వెట్టి చాకిరి చేపిస్తారని అన్నారు. పాఠశాల ప్రిన్సిపల్ వల్లకట్ల లింగయ్య మాట్లాడుతూ స్నేహిత కార్యక్రమం ముఖ్య ఉద్దేశం పిల్లలంతా స్నేహం భావంతో కలిసి మెలిసి ఉండి ఉన్నత చదువులు చదివి జీవితంలో రాణించి సమాజ సేవలో భాగస్వామ్యులు కావాలని కోరారు.

## కవి అందెశ్రీకి నివాళులర్పిస్తున్న వరలక్ష్మి కవియిత్రి మరియు ఆర్ఇటిడి జాయింట్ డైరెక్టర్ సరోజిని



**జనసముద్రం న్యూస్ నవంబర్ 12 హుజూర్నగర్ నియోజకవర్గం సూర్యాపేట జిల్లా రిపోర్టర్ అలవాల రవి**
అణచివేతను నిలేసి నిగ్గదీసె ప్రజా కవి.. పాలకుల గుండెల్లో పదునైన అక్షరమై తెలంగాణ ఉద్యమంలో తన పాటతో ఊరూతలూగించి జననీ జయకేతనమని ప్రజా చైతన్య గీతికై అసమానతలకు తలవంచని ధీరోదాత్తునివై ముక్కోటి గొంతుకులను ఏకం చేస్తే రాష్ట్ర గీతానివై ఆవేశాన అగ్గిపిడుగువై...కలం పేరుతో అందెశ్రీ వై ఎన్నో రకాల పాటలతో పల్లె పదాలతో బాణీలు కట్టి ఆశు కవిగా పేరు పొందిన అందెశ్రీ అని కవియిత్రి కొమ్ము వరలక్ష్మి మరియు జాయింట్ డైరెక్టర్ సరోజిని కవి అందెశ్రీ పార్థివదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ నిజామాబాద్ వెళ్ళినప్పుడు శృంగేరి మటన్ స్వామి శంకర్ మహరాజ్ ఆయన ఆశువు గీతాలను విని ఆశ్చర్యపడి నీవు శ్రీ తో సమానుడివి అని అందెశ్రీ అని పేరు పెట్టారు అదే పేరు ఆయనకు చిరస్మరణీయం అయింది...వరంగల్ జిల్లా జనగాం తాలూకాలోని రేబర్తి గ్రామం 1961 జులై 18న జన్మించారు భార్య మల్లుబాయి కుమార్తెలు వాకులమ్మ, వెన్నెల వేకువ, కుమారుడు దత్తు ఉన్నారు... చిన్నతనంలోనే తల్లిని కోల్పోయి ఆ గ్రామంలో మల్లారెడ్డి పటేల్ వద్ద పెరిగాడు నాలుగవ తరగతి వరకు చదువుకుని చిన్న వయసులో పశువుల కాపరిగా పనిచేశాడు. హైదరాబాదులో తాపీ మేస్త్రిగా పనిచేసారు. బతుకంటే బడి చదవ అనుభవమే దాని గురువా అన్న చందంగా కొత్త పాటలు రాస్తూ రాయగానే పత్రిక ఆఫీసుకు వచ్చి మిత్రులను కలిసి కొత్త పాటను వినిపించేవాడు ఆయన సాహితి ప్రపంచంలో ఎదుగుతూ ఒదిగి ఉండేవారు సాహితీ సభలో వేదికపై కూర్చోకుండా కవుల మధ్య గడుపుతూ తన కవిత్వాన్ని వేదికపై వినిపించే సందర్భంలో ఈ సెల్ఫోన్లో ఎలా చదువుతారో ఏమో ఆఫ్ అవుతా ఉంటది అంటూ. చిరునవ్వుతో తాను ఎప్పుడు తెల్ల కాగితం పైనే కవితలను రాసుకుని చదువుతాను అనే సందర్భాలుఉన్నవి. ఆయన పదాలకు హృదయాలను కదిలించే శక్తి ఉండేది గొప్ప కవి మేధావి సరస్వతి పుత్రుడు ఆయన అందెశ్రీ ప్రజల పోరాటాలు కోరికలను అ కుంఠిత స్ఫూర్తికి గొంతుక గా నిలిచాడు.. చదువు లేకపోయినా చైతన్య గీతాలు రాశాడు తెలంగాణ ఉద్యమంలో రాష్ట్ర సాధనలో ప్రజల గొంతుకై నిలిచాడు తెలంగాణ జానపదమే తోబుట్టువుగా నిలిచింది. ఖమ్మం కోర్టు లో 1556 రోజుల పాటు జయ జయహే గీతాలు ఉద్యమ సమయంలో జయ జయహే తెలంగాణ గీతాన్ని ఖమ్మం జిల్లా కోర్టులో న్యాయవాదులు ఏకంగా 1556 రోజుల ఆలపించారు ఉద్యమం సమయంలో 10 గంటలకు కోర్టులో ఈ గీతాన్ని ఆలపించి విధులకుహాజరయ్యేవారున్యాయవాదులు....2019లో ఖమ్మం కోర్టులో అందేశ్రీ ని ఘనంగా సత్కరించారు..
పురస్కారాలు..
కాకతీయ విశ్వవిద్యాలయం గౌరవ డాక్టరేట్ తో సత్కరించింది......ఎర్ర సముద్రం సినిమా కోసం మాయమవుతున్నడమ్మా మనిషన్నవాడు, మచ్చు కైనను లేడు చూడు మా నవత్వం లేని వాడు.. అని మనిషి ఎలా మార్పు చెందుతున్నాడో అని పాట రాశాడు.,పురస్కారాలు...కాకతీయవిశ్వవిద్యాలయం గౌరవ డాక్టరేట్ తో సత్కరించింది వాషింగ్టన్ డీసికి చెందిన అకాడమీ ఆఫ్ యూనివర్సల్ గ్లోబల్ పీస్ సంస్థ గౌరవ డాక్టరేట్ తో పాటు లోకకవి అని బిరుదు..2014 ఫిబ్రవరి న సత్కరించింది తెలంగాణ ప్రభుత్వం కోటి రూపాయల పురస్కారం అందజేసింది 2017 రావూరి భరద్వాజ సాహిత్య పురస్కారం 2022 లోకనాయక్ పురస్కారం ఈ అవార్డులు అయన ప్రతిభకు పట్టం కట్టాయి. ఆయన కవిత్వం బడి పుస్తకాల్లో చోటు దక్కింది..
ఇక తెలంగాణ మలిదశ ఉద్యమంలో కవిగా వాగ్గేయకారుడిగా అమోఘమైన పాత్ర సాహిత్య ప్రస్థానం.. తెలంగాణ రాష్ట్ర గీతం జయ జయ తెలంగాణ గీతం. తెలంగాణ చరిత్ర ఖ్యాతి జనాల గుండెల్లో నిక్షిప్తమై తెలంగాణ అస్తిత్వంతో చిరస్థాయిగా నిలుస్తుంది..
కవిలోకం కంటతడి నీ కలం పేరు ను అందెశ్రీ గా మార్చుకుంటివి..ఇపుడుకలమేమో కథలనంటుంది... నీవు లేవు అనే అక్షరాలు రాయలేక అక్షరాల కూర్పుకు అందెశ్రీ లేడు అనే ఆర్ద్రతతో.. కవి మనసు ముక్కలైంది... ఎందుకయ్యా అర్ధాంతరంగా వెళ్ళిపోయావు మా కవి కులాన్ని ఏకాకులను చేసి కవిలోకానికి తీరని దుఃఖాన్ని మిగిల్చావు ఆవేదనతో తల్లడిల్లుతున్నము... కళామతల్లికి దూరమై అందనంత దూరాలకు చేరువై...న నీవు అజరామరం సాహిత్య లోకంలో నీవు ఎవరెస్ట్ కన్నా ఎత్తైన శిఖరం కవికి ఉండొచ్చు మరణం. కవి కలానికి కాదు అని రాష్ట్ర గీతంతో సదా నీ పాటను తలుచుకుంటూ శాశ్వతంగా ప్రజల హృదయాల్లో చెరగని స్థానాన్ని నిలుపుకున్నరు.




## చలి తీవ్రత పెరుగుతోంది




**జనసముద్రం న్యూస్ రాజన్న సిరిసిల్ల జిల్లా రూరల్ (నవంబర్ 11 )**

ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్ రజిత సూచన ?జిల్లాలో చలి తీవ్రత పెరిగినందున ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్ రజిత సూచించారు వాతావరణంలో మార్పుల కారణంగా ఉష్ణోగ్రతలు 16 డిగ్రీలకు పడిపోవడంతో ముఖ్యంగా రోగ నిరోధక శక్తి తక్కువగా ఉన్నవారు దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులు60 సంవత్సరాలు పైబడిన వారు మరియు చిన్నపిల్లలు తక్షణ జాగ్రత్తలు తీసుకోవాలని ఆమె కోరారు చలికాలంలో తరచుగా దగ్గు జలుబు ఆయాసంతో బాధపడే అవకాశాలు ఉన్నందున చలిని తట్టుకునేందుకు ప్రజలు తప్పనిసరిగా ఉన్ని దుస్తులు స్వెటర్లు మరియు మంకీ క్యాప్లను ధరించాలని డాక్టర్ రజిత తెలిపారు ఈ చలికాలంలో ఎక్కువగా వైరస్ వల్ల జలుబు దగ్గు ఆయాసం ఊపిరితిత్తుల మరియు నిమోనియా వంటి వ్యాధులు ప్రబలే అవకాశం ఎక్కువగా ఉంటుందని ఆమె హెచ్చరించారు ముఖ్యంగా గుండె సంబంధిత వ్యాధులతో బాధపడేవారు చలిలో తిరగకుండా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని బయటకు వెళ్లాల్సి వస్తే తప్పనిసరిగా మాస్కులు ధరించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి తెలియజేశారు.

## శ్రీ వారి నిత్యాన్నదానానికి విరాళం.



దాతలకు బాండ్లను అందజేస్తున్న ఆలయ అన్నదానం సూపర్నెంట్


**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా నవంబర్ 11 ద్వారకాతిరుమల ప్రతినిధి.**

ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకాతిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి నిత్యాన్నదాన పథకానికి ఇద్దరు భక్తులు మంగళవారం 2,11,000/- రూపాయలు విరాళంగా అందజేశారు .

అందులో భాగంగా హైదరాబాదు చెందిన జి. ఎం.పి రామారావు దంపతులు1,00,000/-, మరొక దంపతులు తాడేపల్లిగూడెం చెందిన ప్రతి వెంకాయమ్మ దంపతులు రూపాయలు 1,11,000/- అన్నదాన కార్యాలయం లో జమ చేశారు . దాతలకు దేవస్థానం సూపర్నెంట్ కే .కిషోర్ విరాళం బాండ్లను అందజేసి దాత కుటుంబాలకు స్వామివారి ప్రత్యేక దర్శనాన్ని కల్పించారు.

## ఏఎన్ఎంపై దాడి చేసిన ఎమ్మెల్యే ను కఠినంగా శిక్షించాలి

**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, నవంబర్ 11:**



చాపాడు మండలం ఎన్ఓబాయ పల్లె ఏఎన్ఎం ఆరోగ్యం ఏది చేసినా ఎమ్మెల్యే ను కఠినంగా శిక్షించాలని సచివాలయం జేఏసీ నాయకులు చిన్న మస్తాన్ మంగళవారం కడప డిఆర్ఓ వినతిపత్రం అందించారు చెప్పుతో దాడి చేయడం జరిగింది. దీనికి సంబంధించి వివరాల్లోకి వెళితే ఆరోగ్యమేరిని ఆశ వర్కర్ డే సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో అధికారుల సమక్షంలోని ఎమ్మెల్యే పి చెప్పుతో దాడి చేసి మళ్లీ బాధితురాలైన ఆరోగ్య మేరీ తోనే కాళ్లు పట్టించుకోవడం జరిగింది ఇది అధికారుల సమక్షంలో జరిగింది ఇందుకు సంబంధించి కడప సచివాలయ జేఏసీ చాలా తీవ్రంగా ఖండిస్తున్నాము మరియు ఈ దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని తెలియజేసుకుంటున్నాము మరియు ఇంకొక విషయం ఏమిటంటే ఈ సంఘటనపై నిష్పక్షపాతంగా విచారణ జరిపి మాతృ శాఖ అధికారులతో కాకుండా ఇతర శాఖల అధికారులతో నిష్పక్షపాతంగా విచారణ జరిపి దాడి చేసిన వారిని మరియు దాడి సంబంధించి ప్రమేయం ఉన్న వారిని అందరిని కూడా కఠినంగా శిక్షించాలని జేఏసీ తరఫున మేము పిలుపునిస్తున్నాము చర్యలు తీసుకోకపోతే ఇంకా ఉద్యమం తీవ్రతరం చేస్తామని కూడా తెలియజేస్తున్నాము ఈ సందర్భంగ కడప జిల్లా రెవెన్యూ అధికారి వారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. డిఆర్ఓ కూడా చాలా బాగా స్పందించడం జరిగింది. ఇటువంటి సంఘటనలు జరగడం సిగ్గుచేటు అన్నారు. హిందూ సంబంధించి డిఆర్ఓ కి కూడా ధన్యవాదాలు తెలుపుతున్నాము

## ఇండస్ట్రియల్ పార్క్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే మద్దిపాటి.



శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు.

**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా నవంబర్ 11 ద్వారకాతిరుమల ప్రతినిధి.**

గోపాలపురం మండలం చెరుకుమిల్లి గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఏపీఐఐసి లో భాగంగా గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు ప్రత్యేక కృషితో సుమారు 11 కోట్ల రూపాయలతో ఫ్లాటేడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్స్ ఎఫ్ ఎఫ్ సి పరిశ్రమల స్థాపనకు మంగళవారం ఉదయం ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు మండల అధికారులు, ప్రజాప్రతినిధులు ,కూటమి నాయకులు తదితరులు ఉన్నారు.

## శెట్టూరు చింత చెట్టులు ఫలాన్ని వేలంపాటు దక్కించుకొన్న వ్యక్తి. ...

## -పంచాయితీకి రూ59,000లు ఆదాయం పెరుగిన ఆదాయం..

**కుందుర్పి, నవంబర్, 11,జన సముద్రం న్యూస్ :**



మండల కేంద్రమైన శెట్టూరులో గ్రామంలో వెలసిన చింత చెట్టులు తోపును స్థానిక గ్రామ సచివాలయంలో చింత పలమును చెట్లును వేలం పాట గ్రామ పంచాయతీ కార్యదర్శి గోవిందు ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు.

ఈక్రమంలోనే వేలంపాటులో శెట్టూరు గ్రామ వాసి పెద్దన్న కుమారుడు సి, మారుతి పాల్గొని చింత పలమును చెట్లును రూ,59,000లును వేలంపాటను పాడి దక్కించుకొన్నారని కార్యదర్శి గోవిందు ఒక ప్రకటనలో విలేకరులకు తెలిపారు. దింతో పంచాయతీకి ఆదాయం పెరుగిందని పేర్కొన్నారు.ఈ పంచాయితీకి చేకురిన ఆదాయంను గ్రామ పంచాయతీ అభివృద్ధికి వినియెగిస్తామని అధికారులు వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, ప్రజలు, అధికారులు పాల్గొన్నారు.

## మద్దిరేవుల సచివాలయం నందు భూ రీ సర్వే పై అవగాహన కార్యక్రమం




**లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ నవంబర్ 11**

లక్కిరెడ్డిపల్లి మండలం మద్దిరేవుల గ్రామం ఈడిగ పల్లె సచివాలయం నందు భూ సర్వేపై ప్రజలకు డిప్యూటీ తాసిల్దార్ రెడ్డన్న, మండల సర్వేయర్ రవి కిషోర్ అవగాహన కలగజేశారు వారు మాట్లాడుతూ రైతు సోదరులకి క్రితం సారి జరిగిన భూ సర్వే నందు ఒకరి పేరుతో ఆన్లైన్ అవడం, కొందరికి భూమి తక్కువ ఉన్న ఎక్కువ రావడం ఇంకా కొందరికి భూమి ఉన్న ఆన్లైన్ కాకపోవడం ఎల్పీ నెంబర్లు తేడా రావడం ఇలాంటి సమస్యలు ఉన్నటువంటి వారు ఈ రీ సర్వేలో వారి సమస్యలు తీరుస్తామని తెలియజేశారు

రైతులు కూడా ఐదు,ఆరు సెంట్లు దగ్గర సమస్య చేసుకోకుండా సామరస్యంగా పరిష్కరించుకోవాలని తెలియజేశారు

సమస్యలు ఉన్నవారు చలానా కడితే మీ భూమి వరకు వచ్చి మీ సమస్యను పరిష్కరిస్తామని తెలియజేశారు

ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ రెడ్డన్న మండల సర్వేయర్ రవి కిషోర్ మద్దిరేవుల విఆర్ఓ రమణ, రెడ్డివారిపల్లె డీలర్ రవి కుమార్ రెడ్డి సుంకర వెంకటరమణ, ఫీల్డ్ అసిస్టెంట్ ఆంజనేయులు, గంటా వెంకటకృష్ణ,ఖాదరవల్లి గంగయ్య,రమణ,సుజాత వీఆర్ఏలు ఆంజనేయులు, సచివాలయ కార్యదర్శి సిరిబాబు రమణ మహిళా పోలీస్ నందిని, సచివాలయం సిబ్బంది,రైతులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## కర్ణాటకలో ప్రశంసలందుకున్న ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్.

**-కళ్యాణ దుర్గం,చైర్మన్, బద్దే నాయక్...**
**-మికు నా సహకారం అందిస్తనన్న సిఐడి శాఖ ఐపియస్ సైదులు.**
**-కర్ణాటక సిఐడి శాఖ ఐపీఎస్ సైదులు ప్రశంసలు.**
**-మాస్టర్ మి సామాజిక సేవలు మీడియాలో నేను చేస్తున్నాను.**
**-అన్నార్తులకు మీరందిస్తున్న సేవలు అమోఘం.**
**-మీ సేవలు మరింత మందికి చేరువ కావాలి.**



**కుందుర్పి, నవంబర్ ,11, జనసముద్రం న్యూస్:**

కళ్యాణదుర్గం ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, యం, బద్దె నాయక్ మాస్టారు మీరు అన్నార్థులకు చేరవేస్తున్న సామాజిక సేవలును మీడియాలో నేను చూస్తూనే ఉన్నాను అని , ఈ సేవలను కర్ణాటకలో ప్రశంసలు అందుకుంటున్నారని కర్ణాటక సిఐడి, సైదులు కొనియాడారు.

ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బద్దే నాయక్ సేవలను ఆయన ప్రశంసించారు. మంగళవారం బెంగళూరులోని సిఐడి కార్యాలయంలో ఐపియస్ సైదులు వారిని ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ ,చైర్మన్, బద్దేనాయక్ వారు, వైస్ చైర్మన్, సురేష్ కుమార్ లు మర్యాద పూర్వకంగా కలిశారు. బద్దే నాయక్ వారితో మాట్లాడుతూ. ఏమి బద్దే నాయక్ మాస్టారు ఎలా ఉన్నారు అని అన్నారు.

కళ్యాణదుర్గం నియోజకవర్గం లో ఎంతో మంది అన్నార్థులకు మిరు సేవలందిస్తున్న తీరు భేష్ అని,మి సేవలు చాలా అమోఘం అన్నారు.

మాస్టారు ఉద్యోగం చేస్తూనే ఇంత పెద్ద గొప్ప మనసుఎలావచ్చిందంటూప్రశంసించేలాకితాబిచ్చారు . తద్వారా మీరు చేస్తున్న సేవలు చూస్తున్నానని మీకు నా సహకారం అందించాలనే నేను మిమ్మల్ని ఇక్కడకు పిలిపించానని చెప్పారు..

తనకు వచ్చే జీతంలో కొంత వరకు నేను సైతం ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ కు సాయం చేసి మీ సేవల్లో భాగస్వాములు అవుతామని తెలిపారు.

ఈ సందర్భంగా మాస్టారు బద్దే నాయక్

ఈ సందర్భంగా మాట్లాడుతూ...

మాస్టర్గొప్ప మనస్సు వున్న మహరాజు మీలాంటి మంచి మనసున్న ఉన్నతమైన వారి స్ఫూర్తి తో సేవా కార్యక్రమాలు చేస్తున్నానని తెలిపారు.

మిరు భవిష్యత్తులో మి ట్రస్ట్ చే అన్నార్తులుకు విరివిగా సేవలు చేరవేయాలిని ఆకాంక్షించారు.

## ఎ.ఎమ్.సి చైర్మన్ గా చీదరాల దుర్గపార్వతి మధుబాబు, మరియు డైరెక్టర్ ల ప్రమాణస్వీకారం ఎ.ఎమ్.సి లో

**జనసముద్రంన్యూస్ చింతలపూడి ప్రతినిధి నవంబర్ 11**

చింతలపూడి శాసనసభ్యులు సొంగ రోషన్ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా, జిల్లా ఇన్చార్జి మంత్రి, రాష్ట్ర పౌరసరఫరాల శాఖామాత్యులు నాదెండ్ల.మనోహర్పాల్గొనినూతనంగా ఎన్నుకోబడిన సభ్యులుతో ప్రమాణస్వీకారం చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మీకు ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని రైతులకు అందుబాటులో ఉంటూ ఎ.ఎమ్.సి అభివృద్ధికి కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలవరం నియోజకవర్గ శాసనసభ్యులు చిర్రి బాలరాజు, తాడేపల్లిగూడెంశాసనసభ్యులుబొల్లిశెట్టి.శ్రీనివాసరావు,ఉంగుటూరుశాసనసభ్యులు పత్సమట్ల ధర్మరాజు, ఆర్.టి.సి చైర్మన్ రెడ్డి అప్పలనాయుడు, మాజీ శాసనసభ్యులు ఘంటా మురళీ రామకృష్ణ,వడ్డీ సంక్షేమ అభివృద్ధి చైర్మన్ ఘంటసాల వెంకటలక్ష్మి,



చింతలపూడి నియోజకవర్గ జనసేన ఇన్చార్జి మేక ఈశ్వరయ్య, కూటమి నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రముఖ గేయ రచయిత కవి అందెశ్రీ కి కన్నీటి వీడ్కోలు

**- స్వయంగా పాడే మోసిన సీఎం రేవంత్ రెడ్డి**
**- ప్రభుత్వ అధికార లాంచనాలతో అంతిమ సంస్కారాలు**
**- భారీగా తరలివచ్చిన అభిమానులు,ప్రజలు**
**- హాజరైన నివాళులర్పించిన సీఎం రేవంత్ రెడ్డి,మంత్రులు**
**- అందెశ్రీకి పద్మశ్రీ ఇవ్వాలని కేంద్రాన్ని కోరుతాం**
**- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**







**మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (నవంబర్.11)జనసముద్రం న్యూస్**

ఘట్కేసర్ పట్టణంలో ప్రముఖ గేయ రచయిత కవి డాక్టర్ అందశ్రీ అంతక్రియలు మంగళవారం రోజున హైదరాబాద్ - వరంగల్ జాతీయ రహదారితో పాటు ఔటర్ రింగ్ రోడ్డును ఆనుకొని ఉన్న మేడ్చల్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ప్రక్కన ప్రభుత్వం కేటాయించిన అర్థ ఎకరం స్థలంలో అందెశ్రీ స్మృతి వనంలో ప్రభుత్వ అధికార లాంఛనాలతో అంతక్రియలు నిర్వహించారు.

ముందుగా అందెశ్రీ భౌతిక కాయాన్ని ఎన్ఎఫ్సీ నగర్లోని ఇంటి వద్దకు తీసుకువచ్చి అక్కడ ప్రజల సందర్శనార్థం కొద్దిసేపు ఉంచి,అక్కడ నుండి కళాకారుల ఆటపాటలతో నాట్యాలతో డప్పు చప్పుల మధ్య అందెశ్రీ అమర్ హై నినాదాలతో అంతిమయాత్ర కొనసాగింది.అంతిమయాత్రలో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి,రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు,రెవెన్యూ శాఖ మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి,ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు,సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్డూరి లక్ష్మణ్,టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్,ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి,మేడ్చల్ఎమ్మెల్యేచామకూర మల్లారెడ్డి,ఎమ్మెల్సీలు కోదండరాం,తీన్మార్ మల్లన్న,రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నగరి ప్రీతం అందెశ్రీ పార్థివ దేహం పై పుష్పగుచ్చాలు ఉంచి ఘనంగా నివాళులర్పించారు. సీఎం రేవంత్ రెడ్డి మంత్రులు స్వయంగా అందెశ్రీ పాడేమోసి కడసారి వీడ్కోలు పలికారు.ఆ తర్వాత ప్రభుత్వ లాంఛనాలతో అంతిమ సంస్కారాలు నిర్వహించారు.

ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనలో గొప్ప పాత్ర పోషించిన ప్రముఖ కవి,గేయ రచయిత డాక్టర్ అందెశ్రీని కోల్పోవడం తెలంగాణ ప్రజలకే కాకుండా తనకు వ్యక్తిగతంగా తీరని లోటని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.అందెశ్రీ తెలంగాణ కోసంచేసినసేవలనుగుర్తుచేసుకొని పాఠ్యపుస్తకాలలో జయజయహేతెలంగాణగీతం పెడతామని తెలిపారు. అందెశ్రీ కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇస్తామని త్వరలోనే స్మృతి వనం ఏర్పాటు చేస్తామని ప్రకటించారు.

ఆయన రచించిన నిప్పుల వాగు ఒక భగవద్గీత,బైబిల్,కురాన్ తెలంగాణ సమస్యల పైపోరాడేవారికి గైడ్ ఉపయోగపడుతుందన్నారు.

ఆయన రచనలతో 20,000 పుస్తకాలను ముద్రించి రాష్ట్రంలోని ప్రతి గ్రంథాలయంలో అందుబాటులో ఉంచుతామని సీఎం రేవంత్ రెడ్డి తెలియజేశారు.




అందెశ్రీ ప్రతి మాట పాట ప్రజల జీవితం నుంచి పుట్టుకొచ్చిందే అన్నారు.తెలంగాణ ఉన్నంతకాలం అందెశ్రీ పోషించిన పాత్ర అమోఘమని కొనియాడారు.అందెశ్రీకి పద్మశ్రీ ఇవ్వాలని కేంద్రాన్ని కొడతామని,కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి,బండి సంజయ్ ఎందుకు సహకరించాలని కోరారు.ప్రధాని ని కూడా కలిసి విజ్ఞప్తి చేస్తారని తెలిపారు.అందెశ్రీ కుటుంబంలో నుంచి ఒక ప్రభుత్వ ఉద్యోగం కల్పించేందుకుప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు.

తెలంగాణలో అందెశ్రీ పేరు శాశ్వతంగా ఉండే విధంగా ఆయన సమాధి స్థలం వద్ద స్మృతి వనంగా తీర్చిదిద్దామన్నారు.అంత్యక్రియల కార్యక్రమంలో మాజీ కేంద్ర సహాయ మంత్రి సర్వే సత్యనారాయణ,

మాజీ ఎంపీ వి.హనుమంతరావు,మేడ్చల్ జిల్లా కలెక్టర్ మను చౌదరి, రాచకొండ సిపి సుధీర్ బాబు,అదనపు కలెక్టర్ లు రాధిక గుప్తా,విజయేందర్ రెడ్డి,మేడ్చల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్,మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి,బి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు వేముల మహేష్ గౌడ్,రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యురాలు పద్మజ,సాంస్కృతికశాఖడైరెక్టర్ఏనుగు నరసింహారెడ్డి, ఆర్డిఓ లు వెంకట నరసింహారెడ్డి,తహసిల్దార్ చంద్రశేఖర్,మున్సిపల్ కమిషనర్ రాజేష్,సీనియర్ జర్నలిస్టులు పాశం యాదగిరి,ప్రజా గాయకులు విమలక్క,ఏపూరి సోమన్న,అశోక్,వెన్నెల,మాజీ ఎంపీపీలు బండారి శ్రీనివాస్ గౌడ్,ఏనుగు సుదర్శన్ రెడ్డి,ఘట్కేసర్,పోచారం మున్సిపల్ మాజీ చైర్మన్లు ముల్లి పావని జంగయ్య యాదవ్,బోయపల్లి కొండల్ రెడ్డి,ఘట్కేసర్ మాజీ సర్పంచ్ అబ్బసాని యాదగిరి యాదవ్,స్థానిక కౌన్సిలర్లు,అందెశ్రీ కుటుంబ సభ్యులు,వేలాది మంది అభిమానులు,కవులు అశ్రునయనాలతో కన్నీటి వీడ్కోలు పలికారు.

# ఈనెల 26న కార్మిక సంఘాలు, రైతు సంఘాల ఆధ్వర్యంలో జరిగే నిరసన కార్యక్రమం ను జయప్రదం చేయండి : ఏఐటియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్. వెంకటసుబ్బయ్య పిలుపు

**జనసముద్రం న్యూస్, నరసరావుపేట, నవంబర్ 11:**
ఏఐటీయూసీ ఆధ్వర్యంలో బుధవారం పల్నాడు జిల్లా కౌన్సిల్ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఏఐటియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకటసుబ్బయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం అధికారులు వచ్చిన తర్వాత 44 కార్మిక చట్టాన్ని రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేయటాన్నిఏఐటియుసిగా తీవ్రంగా ఖండిస్తున్నామని విశాఖ ఉక్కు కర్మాగారాన్ని ప్రైవేటుపరం చేయాలని చూస్తుందని దాన్ని పెద్ద ఎత్తున ఎఐటియుసిగా ప్రతిఘటిస్తామని,

దేశ సంపదను ఆదాని అంబానీలకు తాకట్టు పెడుతున్నారని తాను అధికారులు వచ్చిన తర్వాత నల్లధనాన్ని తీసుకొస్తానని ప్రజలకు పంచుతామని మాయ మాటలు చెప్పి ఎన్నో హామీలు ఇచ్చి హామీలను విస్మరించారని, ప్రపంచ వ్యాప్తంగా కార్మిక సంఘాలు పోరాటం చేసి 8 గంటల పని దినాన్ని సాధించుకుంటే ఈరోజు భారతదేశంలో 12 గంటలు నుంచి పని దినా దినాలు అమలు చేయాలని కోరటం దుర్మార్గమని ఆయన అన్నారు .ఈ నేపథ్యంలో నవంబర్ 26వ తేదీన దేశవ్యాప్తంగా కార్మిక సంఘాలు మరియు రైతు సంఘాలు ఆధ్వర్యంలో నిరసన తెలియజేయడం

జరుగుతుందని కార్మిక వర్గం మొత్తం పాల్గొని జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. అదేవిధంగాఏఐటీయూసీఅధ్యక్షుడువి.రాధాకృష్ణమూ





ర్తి మాట్లాడుతూ... పల్నాడు జిల్లాలో ఏఐటియుసిని మరింత బలోపేతం చేయాలని, సంఘటిత కార్మికుల సమస్యల మీద రాజీలేని పోరాటాలకి

కార్మికులందరూ సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈనెల 16వ తేదీన గుంటూరులో జరిగే భవన నిర్మాణ కార్మిక ప్రాంతీయ సదస్సుని జయప్రదం చేయాలని భావన నిర్మాణ కార్మికుల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం సత్వరమే పరిష్కారం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కాసా రాంబాబు, ఏఐటియుసి అధ్యక్షులు కొమర వెంకటరావు, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఉప్పలపాటి రంగయ్య, ఏఐటియుసి జిల్లా నాయకులు మాచర్ల చారమ్మ, బాబురావు, కాసా సాంబయ్య పేలురీ రామారావు, వందనం, వినకొండ రాజు ,ఎస్.కె చిన్న జాను సైదా, ఆర్.అంజిరెడ్డి, యువరాజు, ఏసోబు, కంబాల శ్రీనివాసరావు, జక్రం డేవిడ్, దీనమ్మ, యల్లారావు, యాసిన్,నాగేశ్వరావు ,వెంకటేశ్వరరావు, ఈశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. అనంతరం మొదటిసారిగా ఏఐటియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా పల్నాడు జిల్లాకు విచ్చేసిన సందర్భంగా చిరు సత్కారం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.వెంకటసుబ్బయ్య, ఏఐటియుసి రాష్ట్ర గౌరవ అధ్యక్షులువెలుగురాధాకృష్ణమూర్తిలను సన్మానించడం జరిగింది.



# సీఎం సభను విజయవంతం చేయండి యనమల మదన్మోహన్

**లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ నవంబర్ 11**
నవంబర్ 12వ తేదీ బుధవారం మధ్యాహ్నం 10. గంటల నుండి జరిగే సీఎం సభను విజయవంతం చేయాలని లక్కిరెడ్డిపల్లి మండల తెలుగుదేశం నాయకులు కార్యకర్తలను తెలుగుదేశం మండల అధ్యక్షుడు యనమల మదన్మోహన్ కోరాడు ఆయన మాట్లాడుతూ చిన్నమండెం లో జరిగే ఇళ్ల పంపిణీ కార్యక్రమానికి హాజరవుతున్న మన ప్రియతమ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సభను రాష్ట్ర రవాణా యోజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఆయన సోదరుడు లక్ష్మీప్రసాద్రెడ్డి, మంత్రి మేనల్లుడు మౌర్యా రెడ్డి ఆధ్వర్యంలో జరుగుతున్న సీఎం సభ కు తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని యనమల మదన్ పిలుపునిచ్చారు.

# దుద్యాల హరినాథ్ రెడ్డి ని పరామర్శించిన మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

**రాయచోటి జనసముద్రం న్యూస్ నవంబర్ 11**
రాయచోటి పట్టణంలోనే ఎస్ ఎన్ కాలనీలో ఉండే దుద్యాల హరినాథ్ రెడ్డి కొద్దిరోజుల క్రితం అనారోగ్యంతో బాధపడుతుండగా విషయం మంత్రిగారి దృష్టికి తెలియడంతో వెంటనే వారి ఇంటి వద్దకు వచ్చి వారి ఆరోగ్య స్థితిగతుల్ని అడిగి పరామర్శించిన రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఈ కార్యక్రమంలో పట్టణ టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు..



# ప్రభుత్వ స్థలాలను ఎవరైనా ఆక్రమిస్తే కఠిన చర్యలు తప్పవు....

**-ప్రభుత్వ స్థలంలో హెచ్చరిక బోర్డులు ఏర్పాటు.**
**-గుడి వద్ద బంకులను తొలగించి, స్థలంను జెసిబితో చదును చేసిన వైనం.**
**-గ్రామ అభివృద్ధికి రాజకీయాలు చేయవద్దు.**
**-ప్రజలందరూ సహకరిస్తేనే ఆదర్శంగా గ్రామాభివృద్ధి సాధ్యం.**
**-ప్రభుత్వ స్థలంలో ఓ వ్యక్తి పనులు చేస్తున్నందున అడ్డుకున్న రెవెన్యూ అధికారులు.**
**-ఆ స్థల ఆదారాలును చూపించాలన్న రెవెన్యూ అధికారులు....**

**కుందుర్పి, నవంబర్ 11 జనసముద్రం న్యూస్:**
మండల కేంద్రమైన కుందుర్పి గ్రామంలో ప్రభుత్వ స్థలాలను ఎవరైనా సరే వ్యక్తులు ఆక్రమిస్తే, అలాంటి వారి పైన కఠిన చర్యలు తప్పవని గ్రామపంచాయతీ , వారు గ్రామ అభివృద్ధి వారు మంగళవారం ఘాటుగా హెచ్చరించారు. కుందుర్పి గ్రామంలో పలుచోట్ల గ్రామ కంఠంలో ఉన్న ప్రభుత్వ కొండ పోరం బోకు స్థలాలను కొంతమంది వ్యక్తులు ఆక్రమించే సమయంలో పరిరక్షించాల్సిన అప్పటి రెవిన్యూ అధికారులు, అప్పటి ప్రజాప్రతినిధులు తమకు ఏమి పట్టకుండా ప్రేక్షక పాత్ర వహించారు. ఇటీవల గ్రామంలో కనేబసప్ప దేవాలయం,

దయ్యాల దిబ్బ, బభం భం బాబా గుట్ట, ప్రధాన రహదారికి ఇరువైపులా బంకలను బట్టి ఆక్రమించడానికి ప్రయత్నించి బంకులను ఏర్పాటు చేసిన సంగతి పాఠకులకు విదితమే. అయితే ఇదే గ్రామానికి చెందిన ఓ పౌరుడు పిజిఆర్ఎస్ ,ప్రజా సమస్యల పరిష్కార వేదిక స్థానిక తాసిల్దార్ కార్యాలయంలో భం భం బాబా గుట్ట,దెయ్యాల దిబ్బ, ప్రధాన రహదారికి ఇరువైపులా ఆక్రమణకు గురైన వాటిని పరిరక్షించాలని కోరుతూ తాసిల్దార్ కు వినతిపత్రాన్ని సమర్పించారు. తాసిల్దార్ ఈ సమస్య తమ పరిధిలో లేదని మండల అభివృద్ధి ఉప అధికారికి ఈ ఫిర్యాదును సిఫారసు చేసేలా బదలీ చేశారు. తద్వారా ఉప ఎంపీడీవో హరికృష్ణ బాలాజీ ఆదేశాల మేరకు గ్రామ సర్పంచ్ పంచాయతీ అధికారులు ఎట్టకేలకు స్పందించారు. గ్రామ సర్పంచ్ భర్త రామమూర్తి సమక్షంలోనే జెసిబి యంత్రంతో పెట్టి బంకులను ,కంపచెట్లను తొలగించి కన్నేబసప్ప ఆలయం ప్రక్కన ఇరువైపులా





రహదారికి చెట్లను తొలగించి నేలను శుభ్రపరిచి చదును చేశారు. ఈ స్థలంలో ఎవరైనా సరే వ్యక్తులు ఆక్రమణ చేస్తే చర్యలు తప్పవని సూచించే హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేశారు.

దీంతో ఇన్నీ ఏళ్లకు అక్రమించుకున్న వాళ్లు అక్రమణాలను తొలగించేందుకు సర్పంచ్ చర్యలు తీసుకున్నందుకు ప్రజలు హర్షించి అభినందించారు. కన్నె బసప్ప ఆలయ విషయంలో గ్రామ పెద్దలు సమావేశం అయి అభివృద్ధిపై చర్చించారు. ఆలయం అభివృద్ధి కోసం కర్ణాటకలోని విజయనగర సామ్రాజ్యం రాజధాని హంపి పీఠాధిపతిని గ్రామ పెద్దలు సందర్శించి ,అభివృద్ధిని ఎలా చేయాలని పీఠాధిపతి సలహాలు, సూచనలు తీసుకున్నారు అని తెలిపారు. కన్యేబాసప్ప స్థలంలో ప్రభుత్వం కోసం వినియోగిస్తామని ,ఎవరి స్వార్థం కోసం వినియోగించమని ప్రజా ప్రతినిధులు చెప్పారు. గ్రామ అభివృద్ధి విషయంలో రాజకీయాలు చేయవద్దని సూచించారు.ఆదర్శ గ్రామంగా కుందుర్పినీ గ్రేడ్ వన్గా అభివృద్ధిని తీర్చిదిద్దడానికి ప్రజలందరూ సహకరిస్తేనే అభివృద్ధి సాధ్యమని సర్పంచ్, మారుతేశ్వరి రామ్మూర్తి చెప్పారు.

ం కన్నే బాసప్ప గుడి స్థలాన్ని ఆలయానికి వినియోగించుకోవాలని పలువురు గ్రామస్తులు ఫిర్యాదులో సంతకాలు చేయించిన ఫిర్యాదును తాసిల్దార్ కు ఇటీవలే దాసరి, ఓబులేష్ కు ఫిర్యాదు చేశారు. గతంలో పలువురు స్థలాలను ఆక్రమించగా భవిష్యత్తులో ప్రభుత్వ కార్యాలయం నిర్మాణానికి స్థలం కొరత కుందుర్పిలో పట్టిపీడిస్తుందన్నారు. ఈ విషయాన్ని అధికారులు, ప్రజలు, ప్రజాప్రతినిధులు గుర్తు ఎరగాలి. గతంలో ఆదర్శ బాలికల పాఠశాల నిర్మాణానికి 5 ఎకరాల స్థలం లేక సెట్టూరు మండల కేంద్రానికి వెళ్ళిపోయింది అన్నారు. మహాత్మ జ్యోతిరావు పూలే విద్యాలయం నిర్మాణంకు స్థల సమస్య కొరతతో ఏనుముల దొడ్డి గ్రామానికి గత ప్రభుత్వములో వెళ్ళిపోయింది.

ప్రస్తుతం ఈ విద్యాలయంను అప్పిలేపల్లి రోడ్డులో నిర్మించాలని కుందుర్పి గ్రామ అమరావతి, తిమ్మరగడ్డి సతీమణి,గంగమ్మ తన ఐదు ఎకరాల పొలాన్నిపెద్దమనసుతో పిల్లలకు విద్య అందించాలన్న లక్ష్యంతో ఉదార స్వభావంతో వితరణ దానం చేశారు. గ్రామంలో ఓ వ్యక్తి ఇంటి నిర్మాణం పనులు చేస్తుండగా మంగళవారం రెవెన్యూ అధికారులు వెంటనేస్పందించిఆపనులన్నీఅడ్డుకొని నిలిపివేశారు. ఈ స్థల సమస్య పైన నీకు ఎలాంటి ఆధారాలు ఉన్నావో తాసిల్దార్ కార్యాలయానికి తీసుకొచ్చి తమకు చూపించాలని కోరారు. ఏదిఏమైన గ్రామ అభివృద్ధి విషయంలో రాజకీయాలకు అతీతంగా ప్రజలందరూకలిసిపనిచేయాల్సినఆవశ్యకత ఎంతనో ఉంది.









Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram